ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

CELEBRATING 11TH YEAR ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 73 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 19 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 73 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 19 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- నేడు శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్న సీఎం చంద్రబాబు
- పుట్టపర్తిలో ప్రధాని మోదీతో కలిసి సత్యసాయి శత జయంతి వేడుకలకు హాజరు
- కడప జిల్లా నుంచి 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల విడుదల
- 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్లు జమ
- రైతులతో ముఖాముఖి, స్థానిక కేడర్‌తో సమావేశం కానున్న ముఖ్యమంత్రి



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (నవంబరు 19) శ్రీ సత్యసాయి, కడప జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పుట్టపర్తిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కలిసి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొననుండగా, కడప జిల్లాలో 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' రెండో విడత నిధులను విడుదల చేయనున్నారు.సీఎం చంద్రబాబు ఇవాళ సాయంత్రమే హైదరాబాద్ నుంచి నేరుగా పుట్టపర్తికి చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం 9:25 గంటలకు పుట్టపర్తి విమానాశ్రయానికి రానున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 10 గంటలకు ప్రధానితో కలిసి సాయి కుల్వంత్ హాల్‌లోని భగవాన్ శ్రీ సత్యసాయి మహా సమాధిని దర్శించుకుంటారు. ఆ తర్వాత శ్రీ సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో జరిగే శత జయంతి ఉత్సవాల్లో ఇరువురు నేతలు పాల్గొంటారు.ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం, మధ్యాహ్నం 1:15 గంటలకు ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటనకు బయలుదేరుతారు. కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చేరుకుని అక్కడ 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' పథకం రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి నిధులను జమ చేసి, అనంతరం ప్రసంగిస్తారు. ఈ రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి రూ. 7,000 చొప్పున మొత్తం రూ. 3,135 కోట్లను ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన తొలి విడతగా అర్హులైన రైతులకు రూ. 7,000 చొప్పున ప్రభుత్వం అందించింది. తాజా విడతతో కలిపి ఈ పథకం ద్వారా రెండు విడతల్లో రైతులకు మొత్తం రూ. 6,309.44 కోట్ల ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. పెండ్లిమర్రిలో నిధుల విడుదల కార్యక్రమానికి ముందు సీఎం స్థానిక గ్రోమోర్ ఎరువుల

వివరాలు 2లో..



## ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

- గూగుల్ ప్రాజెక్ట్‌పై లోకేశ్ కీలక వ్యాఖ్యలు
- ఏపీని ప్రపంచ స్థాయి ఏఐ హబ్‌గా మారుస్తామని వ్యాఖ్య
- గూగుల్ డేటా సెంటర్ విలువ ప్రజలకు తెలుసన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని తర్లువాడలో ఏర్పాటు చేయనున్న గూగుల్ డేటా హబ్ వల్ల రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ ప్రాజెక్టుకు స్థానిక ప్రజల నుంచి వస్తున్న మద్దతును ప్రస్తావిస్తూ ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు.తర్లువాడలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్‌పై ఓ ప్రముఖ ఆంగ్ల పత్రిక ప్రచురించిన కథనాన్ని లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. రేడియేషన్ వంటి ఆందోళనలు ఉన్నప్పటికీ, స్థానిక ప్రజలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఈ విషయాన్ని ఉటంకిస్తూ, గూగుల్ డేటా ప్రాజెక్టు విలువ ప్రజలకు తెలుసని

వివరాలు 2లో..



## ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

- షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో జైశంకర్ సందేశం
- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించకూడదన్న జైశంకర్
- ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్న జైశంకర్

పెన్ పవర్ డెస్క్:భారత ప్రజలను ఉగ్రవాదం నుంచి రక్షించుకునే హక్కు దేశానికి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి... నిర్ధారించిన పోలీసులు

- మారేడుమిల్లి ఎన్ కౌంటర్ లో హిడ్మా, ఆయన భార్య రాజే సహా మొత్తం ఆరుగురు మావోయిస్టులు మృతి
- ఉదయం మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా తలపై రూ.6 కోట్ల రివార్డు



పెన్ పవర్ డెస్క్:మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ

వివరాలు 2లో..

## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు..

### 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

- రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు
- ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ
- వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం
- తుపాను నేపథ్యంలో రైతులకు ఉచితంగా టార్పాలిన్ల పంపిణీ



వివరాలు 2లో..

## విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశాం

- విజయవాడ, కాకినాడలో 31 మంది మావోయిస్టుల అరెస్ట్
- ఆటోనగర్‌లో కూలీల వేషంలో తలదాచుకున్న నక్సల్స్
- ఛత్తీస్‌గఢ్‌కు చెందిన అగ్రనేతలు కూడా అరెస్ట్ అయిన వారిలో ఉన్నట్టు సమాచారం
- ఏఓబీ ఎన్‌కౌంటర్ నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం
- పక్కా సమాచారంతోనే అరెస్టులు చేసినట్లు వెల్లడించిన ఇంటెలిజెన్స్ చీఫ్



వివరాలు 2లో..

## నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన



- పుట్టపర్తి, కోయంబత్తూరులో ప్రధాని మోదీ పర్యటన
- పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు
- సత్యసాయి స్మారక నాణెం, స్టాంపుల విడుదల కార్యక్రమం
- కోయంబత్తూరులో పీఎం-కిసాన్ 21వ విడత నిధుల విడుదల
- 9 కోట్ల మంది రైతులకు రూ. 18,000 కోట్లకు పైగా ప్రయోజనం

వివరాలు 2లో..

## ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- బీహార్ ఎన్నికల ఓటమికి పూర్తి బాధ్యత తనదేనన్న ప్రశాంత్ కిశోర్
- ప్రజల నమ్మకాన్ని గెలవడంలో విఫలమయ్యామని అంగీకారం
- ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న మౌన ఉపవాసం చేయనున్నట్లు ప్రకటన

పెన్ పవర్ డెస్క్:బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయానికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నట్లు జన్ సురాజ్ పార్టీ అధినేత, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ప్రకటించారు. ఫలితాల అనంతరం తొలిసారిగా మీడియాతో మాట్లాడిన ఆయన, తమ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోలేకపోయిందని అంగీకరించారు. ఈ వైఫల్యానికి ప్రాయశ్చిత్తంగా ఈ నెల 20న గాంధీ భీతిహర్వా ఆశ్రమంలో ఒకరోజు మౌన ఉపవాసం చేయనున్నట్లు తెలిపారు."బీహార్ రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే

వివరాలు 2లో..





## ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

### మనీలాండరింగ్ జరిగినట్టు అనుమానం

- ఐ-బొమ్మ కేసు దర్యాప్తులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- మనీలాండరింగ్ కోణంలో విచారణకు ఈడీ సిద్ధం
- బెట్టింగ్ యాప్స్, క్రిప్టో వాలెట్ల ద్వారా నిధుల సమీకరణ
- నిందితుడి ఖాతాలోని రూ.3.5 కోట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన పైరసీ వెబ్‌సైట్ 'ఐ-బొమ్మ' కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీగా ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్న ఈడీ, లోతైన దర్యాప్తు చేపట్టేందుకు సమాయత్తమవుతోంది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, ఎఫ్ఐఆర్, దర్యాప్తు నివేదికలను తమకు అందించాలని కోరుతూ ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు

వివరాలు 2లో..

## ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా



- ఏపీలో ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ పాలసీ
- వైద్య సేవల కవరేజీ రూ.25 లక్షలకు పెంపు
- పేద, ధనిక వర్గాలందరికీ ఈ పథకం వర్తింపు
- గతంలోని వేర్వేరు ప్యాకేజీల విధానానికి స్వస్తి
- రాష్ట్రవ్యాప్తంగా 1.63 కోట్ల కుటుంబాలకు మేలు

వివరాలు 2లో..

## పుట్టపర్తిలో సచిన్ టెండూల్కర్ ను కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ్

- నేడు పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు
- పుట్టపర్తి చేరుకున్న సచిన్, మంత్రి నారా లోకేశ్ తదితరులు
- సచిన్ తో పలు అంశాలపై చర్చించిన లోకేశ్

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో భారత క్రికెట్ దిగ్గజం, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ విషయాన్ని లోకేశ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# విడదలకు షాకివ్వనున్న జగన్.. ఈసారి ఎక్కడికో తెలుసా?

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. మాజీ మంత్రి విడదల రజనీని మరో నియోజకవర్గానికి పంపాలని నిర్ణయించినట్లు సమాచారం. 2019 ఎన్నికల్లో చిలకలూరి పేట నియోజకవర్గం నుంచి విజయం సాధించిన విడదల రజని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా జగన్ కేబినెట్ లో పనిచేశారు. అయితే అక్కడ వైసీపీ నేతలకు, నాటి ఎంపీ, ఎమ్మెల్సీకి పడకపోవడంతో 2024 ఎన్నికల్లో విడదల రజనీని గుంటూరు వెస్ట్ నియోజకవర్గానికి ఇన్ ఛార్జిగా నియమించింది. అక్కడి నుంచే పోటీ చేయించింది. అయితే ఆ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఓటమి పాలయింది. గుంటూరు వెస్ట్ నుంచి విడదల రజనీ కూడా ఓటమిపాలయ్యారు. అయితే ఆమె తనను తిరిగి చిలకలూరి పేట నియోజకవర్గం ఇన్ ఛార్జి గా నియమించారు.

**పార్టీ పరిస్థితి బాగుపడకపోగా...**

అయితే విడదల రజని వెళ్లిన తర్వాత పార్టీ పరిస్థితి ఏ మాత్రం బాగుపడలేదని పార్టీ నాయకత్వానికి సమాచారం అందినట్లు తెలిసింది. దీంతో చిలకలూరిపేటలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని వైసీపీ నాయకత్వం నిర్ణయించినట్లు తెలిసింది. విడదల రజనీని గుంటూరు జిల్లాలోని రేపల్లెకు విడదల రజనీని పంపే అవకాశాలున్నాయని అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. చిలకలూరిపేట, గుంటూరు వెస్ట్ నియోజకవర్గం కంటే విడదల రజనీకి రేపల్లె సరైన నియోజకవర్గమని జగన్ కూడా భావిస్తున్నారు. దీంతో చిలకలూరిపేటలో కార్యక్రమాలు తగ్గించుకోవాలని రేపల్లెకు వెళ్లేందుకు సిద్ధం కావాలని అధిష్టానం స్పష్టమైన సమాచారం ఇచ్చినట్ల తెలిసింది. ఈనేపథ్యంలో మరోసారి విడదల రజనీ వర్గం తీవ్ర నిరాశలోకి వెళ్లింది.

**త్వరలోనే అధికారిక ప్రకటన...**

మాజీ మంత్రి విడదల రజనీ త్వరలో వైసీపీ ఇంచార్జ్ గా రేపల్లెకు బదిలీ అయ్యే అవకాశాలున్నాయని ఆమెకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. దీంతో విడదల రజనీ ఆశ్చర్యంతో పాటు అసంతృప్తికి గురయ్యారని చెబుతున్నారు.చిలకలూరిపేటలో ఆమె ఎప్పటికీ గెలిచే పరిస్థితి లేదని ఆమె ఎప్పటికీ అక్కడ బలమైన అభ్యర్థి కాలేరన్న అభిప్రాయం బలంగా ఉండటంతో ప్రత్యామ్నాయం చూడాలని జగన్ సిద్దపడినట్లు చెబుతున్నారు.రేపల్లెలో ప్రస్తుతం ఈపూరు గణేష్ ఇంచార్జ్ గా ఉన్నారు, కానీ ఆయన ఎక్కడా కనిపించడం లేదు. అక్కడ వైసీపీకి నాయకత్వం లేకుండా పోయింది.అది బీసీల నియోజకవర్గం కావడం మత్స్యకార వర్గానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ వర్గానికి చెందిన విడుదల రజనీ అయితే మంచి అభ్యర్థి అవుతారని వైసీపీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు.. 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంగళవారం నాటికి 32,793 మంది రైతుల నుంచి 2,36,284 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, వారి ఖాతాల్లో రూ.560.48 కోట్లను జమ చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 30 శాతం అధికమని ఆయన వెల్లడించారు. విజయవాడ రూరల్ కానూరులోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ధాన్యం కొనుగోళ్ల పురోగతిని వివరించారు.రైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ, నిజాయతీగా కొనుగోళ్లు జరుపుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో దాదాపు 16,000 మంది సిబ్బంది ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారని, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ఇదే సమయానికి 1,81,885 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు జరిగిందని, ఈసారి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్లే కొనుగోళ్లు పెరిగాయని అన్నారు. ధాన్యం అమ్మిన వారిలో చిన్న, సన్నకారు రైతులతో పాటు 6,600 మంది కౌలు రైతులు కూడా ఉన్నారని వివరించారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామని మంత్రి మనోహర్ తెలిపారు. ఈ ప్రక్రియను ఒక సవాలుగా తీసుకుని, దేశంలోనే తొలిసారిగా 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని గర్వంగా చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన పత్తిపాటి సుబ్బారావు అనే రైతు ఖాతాలో 6 గంటల్లోనే రూ.2.08 లక్షలు, ఏలూరు జిల్లా భీమడోలుకు చెందిన నీలం త్రిమూర్తులు ఖాతాలో 5 గంటల్లోనే డబ్బులు జమ చేశామని ఉదాహరణగా పేర్కొన్నారు.

సాంకేతికతను వినియోగిస్తూ రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటిసారిగా వాట్సాప్ ద్వారా రైతులు తమ ధాన్యాన్ని ఏ రోజు, ఏ మిల్లుకు అమ్మాలో వారే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించామని తెలిపారు. 73373 59375 నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపితే, షెడ్యూల్ వివరాలు వాట్సాప్‌లోనే వస్తాయని, ఇప్పటివరకు 500 మంది రైతులు ఈ సేవలను వినియోగించుకున్నారని వివరించారు.

రానున్న అల్పపీడన తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లను అందుబాటులో ఉంచామని, ఇప్పటికే 19 వేల టార్పాలిన్లను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. గోనె సంచుల కొరత లేకుండా 6.34 కోట్ల గోతాలను సిద్ధం చేశామన్నారు. ఈ సీజన్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు కూడా పాల్గొన్నారు.

# విజయవాడ, కాకినాడలో మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశాం

విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా వెల్లడించారు. ఈ పరిణామం రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టించింది. అరెస్ట్ అయిన వారిలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా ఉన్నట్లు సమాచారం.విజయవాడ శివారులోని కానూరు న్యూ ఆటోనగర్‌లో ఉన్న నాలుగు అంతస్తుల భవనంలో మావోయిస్టులు ఆశ్రయం పొందుతున్నారని ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన భద్రతా బలగాలు ఆ భవనాన్ని చుట్టుముట్టి తనిఖీలు చేపట్టాయి. ఈ సోదాల్లో ఒకేచోట 27 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది మహిళలు ఉండటం గమనార్హం. వీరంతా ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన కూలీల ముసుగులో ఎవరికీ అనుమానం రాకుండా ఇక్కడ నివసిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యాదర్శి తిప్పిరి తిరుపతి బృందం ఉన్నట్టు తెలుస్తోంది. విజయవాడ ఆటోనగర్‌లోని ఫ్యాక్టరీలు, టింబర్ డిపోలలో ఛత్తీస్‌గఢ్, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కార్మికులు పెద్ద సంఖ్యలో పనిచేస్తుంటారు. ఇదే అదునుగా భావించిన మావోయిస్టులు, వారిలో కలిసిపోయి ఆశ్రయం పొందారు. కృష్ణా జిల్లా, విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో కలిపి మొత్తం 31 మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు అదనపు డీజీ (ఇంటెలిజెన్స్) మహేశ్ చంద్ర లడ్డా అధికారికంగా ప్రకటించారు. గత నెల రోజులుగా వీరి కదలికలపై నిఘా పెట్టినట్లు ఆయన వెల్లడించారు.తాజాగా ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు నిర్వహించిన ఆపరేషన్‌లో ఆరుగురు మావోయిస్టులు మరణించారు. వీరిలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజే కూడా ఉన్నారు.

ఇటీవల వరుస ఎన్‌కౌంటర్లు జరగడం, ఛత్తీస్‌గఢ్‌లో భద్రతను కట్టుదిట్టం చేయడంతో, అక్కడి నుంచి తప్పించుకున్న మావోయిస్టులు ఏపీలోని అంతర్గత ప్రాంతాల్లోకి ప్రవేశించి ఉంటారని అధికారులు

అనుమానిస్తున్నారు.ప్రస్తుతం మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవన యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వీరికి ఎవరు సహకరించారు, ఏవైనా దాడులకు ప్రణాళికలు రచించారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే, వారి నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. గతంలో మావోయిస్టుల కార్యకలాపాలు ఉద్ధృతంగా ఉన్న రోజుల్లో కూడా ఏపీలోని ఒక నగరంలో ఇంత పెద్ద సంఖ్యలో నక్సల్స్‌ను అరెస్ట్ చేయడం ఇదే తొలిసారని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ఘటనతో రాష్ట్ర పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు.

# నేడు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించ నున్నారు. పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో పాటు, కోయంబత్తూరులో జరిగే రైతుల సదస్సులో పీఎం కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేయనున్నారు.ఈ పర్యటనపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "నవంబర్ 19న పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో పాల్గొనడం కోసం ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణుల వద్దకు వెళ్లాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని పేర్కొన్నారు. సత్యసాయి బాబా సమాజ సేవను, ఆధ్యాత్మిక చైతన్యాన్ని గుర్తు చేసుకున్నారు.షెడ్యూల్ ప్రకారం, ప్రధాని బుధవారం ఉదయం 10 గంటలకు పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయం చేరుకుని, శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని సందర్శించి నివాళులర్పిస్తారు. అనంతరం 10:30 గంటలకు జరిగే శత జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా గౌరవార్థం ఒక స్మారక నాణెం,

ప్రత్యేక స్టాంపులను విడుదల చేసి, సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.అక్కడి నుంచి ప్రధాని మోదీ తమిళనాడులోని కోయంబత్తూరుకు బయలుదేరి వెళతారు. మధ్యాహ్నం 1:30 గంటలకు 'దక్షిణ భారత సహజ వ్యవసాయ సదస్సు 2025'ను ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 9 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చేలా పీఎం కిసాన్ పథకం 21వ విడత కింద రూ. 18,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేస్తారు. ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దక్షిణాది రాష్ట్రాల నుంచి సుమారు 50,000 మంది రైతులు, నిపుణులు పాల్గొననున్నారు.

# ఓటమికి బాధ్యత వహిస్తూ మౌనదీక్ష చేపట్టబోతున్న ప్రశాంత్ కిశోర్

- మొదటి పేజి తరువాయి

లక్ష్యంతో కొత్త పాత్ర పోషించాం. కానీ ప్రజలు మమ్మల్ని తిరస్కరించారు. మా ఆలోచనల్లోనే ఎక్కడో లోపం ఉండి ఉంటుంది. వంద శాతం బాధ్యత నాదే. చాలా నిజాయతీగా ప్రయత్నించాం, కానీ విఫలమయ్యాం. ఈ నిజాన్ని అంగీకరించడానికి ఎలాంటి ఇబ్బంది లేదు" అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. గత మూడేళ్లుగా తన శక్తినంతా ధారపోసి పనిచేసినా ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, తాను వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని పీకే స్పష్టం చేశారు. బీహార్‌ను బాగు చేయాలనే తన సంకల్పం నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తానని తెలిపారు. "నేను తప్పులు చేసి ఉండొచ్చు, కానీ ఎలాంటి నేరం చేయలేదు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టలేదు. హిందూ-ముస్లిం రాజకీయాలు చేయలేదు. డబ్బులిచ్చి ఓట్లు కొనే నేరానికి పాల్పడలేదు" అని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన ప్రశాంత్ కిశోర్ పార్టీ జన్ సురాజ్.. ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోవడమే కాకుండా, అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోవడం గమనార్హం.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా మృతి... నిర్ధారించిన పోలీసులు

- మొదటి పేజి తరువాయి

సభ్యుడు మాద్వి హిడ్మా మృతిచెందారు. హిడ్మాతో పాటు ఆయన భార్య రాజీ, మరో నలుగురు మావోయిస్టులు పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించారు. ఈమేరకు హిడ్మా, రాజే మరణించిన విషయాన్ని పోలీసులు నిర్ధారిస్తూ వారి మృతదేహాల ఫొటోలను రిలీజ్ చేశారు. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలకు సంబంధించి కచ్చితమైన సమాచారంతో మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు ఈరోజు ఉదయం కూంబింగ్ చేపట్టాయని ఏపీ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తెలిపారు.

**గెరిల్లా దాడుల వ్యూహకర్త..**

చిన్న వయసులోనే మావోయిస్టు కేంద్ర కమిటీకి ఎంపికైన హిడ్మా.. గెరిల్లా దాడుల వ్యూహకర్తగా పేరొందారు. ఆయన స్వస్థలం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పూర్వాటి గ్రామం. పీపుల్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కమాండర్‌గా, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడిగానూ హిడ్మా పనిచేశారు.

**మృతులు..**

మద్వి హిడ్మా, ఆయన భార్య రాజే, అనుచరులు మల్లా, దేవే, చెల్లూరి నారాయణ అలియాస్ సురేశ్, టెక్ శంకర్.

# పుట్టపర్తిలో సచిన్ టెండూల్కర్ ను కలిసిన ఏపీ మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజి తరువాయి

సచిన్‌ను కలవడం ఒక గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ భేటీలో క్రికెట్, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధి, శ్రీ సత్యసాయి బాబా బోధనలు వంటి పలు అంశాలపై చర్చ జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా క్రికెట్ ఆటలో కాలక్రమేణా వచ్చిన మార్పులు, సచిన్ అద్భుతమైన కెరీర్‌కు సంబంధించిన మధుర జ్ఞాపకాలను ఇరువురూ పంచుకున్నట్లు లోకేశ్ వెల్లడించారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలను, ముఖ్యంగా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సచిన్‌కు వివరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా ప్రస్తావించినట్టు తెలిపారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల నేపథ్యంలో ఆయన జీవితం, బోధనలు, మానవాళికి ఆయన అందించిన నిస్వార్థ సేవ గురించి కూడా తాము మాట్లాడుకున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.రేపు పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, తదితర ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమం కోసం నారా లోకేశ్ కూడా పుట్టపర్తి చేరుకున్నారు. సచిన్ కూడా పుట్టపర్తి సత్యసాయిబాబా ఆరాధకుడు కావడంతో, ఆయన కూడా పుట్టపర్తి విచ్చేశాడు. ఈ క్రమంలోనే సచిన్ ను నారా లోకేశ్ కలిశారు. లోకేశ్ వెంట మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ కూడా ఉన్నారు.

# నేడు సత్యసాయి, కడప జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన

- మొదటి పేజి తరువాయి

కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకుంటారు. ప్రభుత్వ కార్యక్రమం ముగిసిన తర్వాత స్థానిక పార్టీ కేడర్‌తో సమావేశమై, రాత్రికి అమరావతికి తిరిగి రానున్నారు.

# ఉగ్రవాదం నుంచి ప్రజలను రక్షించుకునే హక్కు భారత్‌కు ఉంది

- మొదటి పేజి తరువాయి

రష్యాలో జరిగిన షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్‌లో ఆయన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గట్టిగా మాట్లాడారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దానిని సహించకూడ దని ఆయన అన్నారు. ఉగ్రవాదం విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించే ధోరణి ఉండకూడదని ఆయన తేల్చి చెప్పారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించరాదని స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం అనేది ఉమ్మడి ప్రాధాన్యంగా ఉండాలని సూచించారు. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా జైశంకర్ రష్యాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీవో సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లవ్రోవ్‌తో ఆయన సమావేశమయ్యారు. ఇరువురు ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం.

# ఐబొమ్మ రవి కేసులో ఈడీ రంగప్రవేశం...

- మొదటి పేజి తరువాయి

లేఖ రాశారు. పోలీసుల నుంచి వివరాలు అందిన వెంటనే ఈడీ అధికారులు తమ విచారణను అధికారికంగా ప్రారంభించనున్నారు.ఐ-బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవికి బెట్టింగ్ యాప్‌ల ప్రకటనల ద్వారా భారీగా నిధులు అందినట్లు గతంలో పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. అంతేకాకుండా, ఓ క్రిప్టో వాలెట్ నుంచి రవికి చెందిన ఎన్నారై ఖాతాకు ప్రతి నెలా రూ.15 లక్షలు బదిలీ అయినట్లు కూడా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే విదేశీ నిధుల ప్రవాహం, హవాలా లావాదేవీలపై ఈడీ దృష్టి సారించింది.

ఇప్పటికే పోలీసులు నిందితుడు రవికి చెందిన బ్యాంకు ఖాతాల్లోని సుమారు రూ.3.5 కోట్లను ఫ్రీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈడీ ఎంట్రీతో నిందితుడి బ్యాంకు ఖాతాల నిర్వహణ, నిధుల మళ్లింపుపై పూర్తి స్థాయిలో విచారణ జరగనుంది.

# ఉద్యోగాలకే మా ప్రాధాన్యం.. రేడియేషన్ భయాలు లేవు

- మొదటి పేజి తరువాయి

లోకేశ్ అన్నారు.ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్‌లను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ హబ్‌ల ద్వారా నూతన ఆవిష్కరణలు ఊపందుకుంటాయని, సాంకేతికంగా రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యం కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదని, తద్వారా యువతకు ఉపాధి కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో ఇక ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' అనే బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు. ఈ విధానం ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల వరకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు.మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.5 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న కుటుంబాలకు రూ.2.50 లక్షల వరకు బీమా సంస్థ ద్వారా క్యాష్‌లెస్ వైద్యం అందుతుందని, ఆపై అయ్యే ఖర్చును రూ.25 లక్షల వరకు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ భరిస్తుందని వివరించారు. ఈ పాలసీతో రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ కింద వేర్వేరు ప్యాకేజీలు, రేట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేశారని విజయ్ కుమార్ ఆరోపించారు. కానీ, కూటమి ప్రభుత్వం అన్నింటినీ ఒకే ప్యాకేజీ కిందకు తీసుకొచ్చి, అందరికీ ఒకే ప్రమాణాలతో నాణ్యమైన వైద్యం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లోని 31 సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ మార్పుల వల్ల ప్రస్తుత లబ్ధిదారులకు ఎలాంటి నష్టం జరగదని, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల భద్రతకు కూడా ఢోకా లేదని హామీ ఇచ్చారు. పాలసీ నిర్వహణ కోసం రాష్ట్రాన్ని శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు జోన్-1గా, గుంటూరు నుంచి రాయలసీమ వరకు జోన్-2గా విభజించినట్లు చెప్పారు. "ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీతో ఏపీని దేశంలోనే ఆరోగ్య రోల్ మోడల్‌గా నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని విజయ్ కుమార్ అన్నారు.

పెన్ పవర్
ప్రకాశం

# నేడు అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులు

## డిబిటి పద్ధతిలో లబ్ధిదారుని ఖాతాలో జమ

## మండల వ్యవసాయ శాఖ అధికారి పి మధుబాబు

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్18**


సాగు భూమి కలిగిన రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల రెండవ విడత నిధులను నేడు (19వ తేదీ) డి.బి.టి. ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి పి. మధుబాబు తెలిపారు.మండలంలోని 5,337 మంది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం రూ. 2.67 కోట్లు, అలాగే 4,606 మంది రైతులకు పీఎం కిసాన్ పథకం కింద రూ. 92 లక్షలను జమ చేయనున్నారు. ఈ నిధులను భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాగు భూమి ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు రూ 7 వేల రూపాయలు ఆర్థిక సాయం నిధులు విడుదల చేస్తారని అన్నారు ఈ కార్యక్రమాన్ని రైతులు ప్రత్యక్షంగా వీక్షించేందుకు మండలంలోని రైతు సేవా కేంద్రాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. రైతులు ఎక్కువ మందిగా హాజరై ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




# కాసుల కోసం కాంట్రాక్టర్ల కక్కుర్తి



**నాసిరకంగా తారు రోడ్డు నిర్మాణం**
**రోడ్డు వేసిన వెంటనే మరమ్మత్తులు**
**మామూళ్లతో మౌనంగా ఉంటున్న అధికారులు**
**నాసిరకంగా కరేడు - అలగాయపాలెం రోడ్డు**



**ఉలవపాడు పెన్ పవర్, నవంబర్ 18**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గుంటలు లేని రోడ్లు నిర్మించాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయలు నిధులను మంజూరు చేసింది. అయితే ఇందుకు భిన్నంగా నియోజకవర్గంలో పలువురు కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి రోడ్లను నాసిరకంగా వేస్తున్నారు. దీంతో వేసిన వెంటనే రోడ్లపై పగుళ్లు, రోడ్డు మార్జిన్లు ధ్వంసం అవుతున్నాయి.వెంటనే కాంట్రాక్టర్లు గుంటలకు ప్యాచ్ వర్క్ వేసి మమ అనిపిస్తున్నారు. ఇటీవల కరేడు నుండి అలగాయపాలెం వరకు సుమారు 2.50 కోట్ల రూపాయలతో నూతన తారు రోడ్డు నిర్మాణం చేశారు. ఈ రోడ్డు ఇప్పుడు ఇదే కోవలోకి చేరింది. ఓవైపు ప్రభుత్వం అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్లు మాత్రం నాసిరకంగా రోడ్లు వేస్తూ జేబులు నింపుకుంటున్నారు అనే విమర్శలు తీవ్రంగా వస్తున్నాయి. తనిఖీ చేయాల్సిన అధికారులు మాత్రం మామూలు మత్తులో మౌనంగా ఉంటున్నారు. సాధారణంగా నూతన తారు రోడ్డు నిర్మిస్తే కొన్ని సంవత్సరాల పాటు మరమ్మత్తుల గురికాకుండా ఉంటుంది. అయితే ప్రస్తుతం కొంతమంది కాంట్రాక్టర్లు మాత్రం నాణ్యత ప్రమాణాలకు తిలోధకాలు ఇచ్చి నాసిరకంగా రోడ్ల వేయడం తో వెంటనే పగుళ్లు, రోడ్డు మార్జిన్లు ధ్వంసం అవుతున్నాయి. రోడ్డు ఇలా వేశారేంటి అని ఎవరైనా అడిగితే వర్షాలు కారణంగా రోడ్డు పగిలిందని కుంటి సాకులు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో వెంకటాద్రిపాలెం రోడ్డు దారుణాతి దారుణంగా వేసిన సంగతి మరవకముందే కరేడు అలగాయపాలెం రోడ్డు కూడా వేసి నెలరోజులు కాకముందే ప్యాచ్ వర్క్ లతో నిండిపోయింది. రాష్ట్రం మొత్తం గుంటల లేని రోడ్లుగా మార్చాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్లాది రూపాయలను కూటమి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంటే అందుకు భిన్నంగా రోడ్లు వేయడం పలు విమర్శలు తావిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని రోడ్డు పగిలిన చోట మరమ్మతులను తొలగించి నూతన రోడ్డు వేయాలని వారు కోరుతున్నారు.

జభరత్ ఆర్ అండ్ బి ఏఈజ...... ఆర్ అండ్ బి ఏ ఈ భరత్ ను పెన్ పవర్ వివరణ కోరగా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పగుళ్లు, మార్జిన్లు పగిలిపోయాయని అన్నారు. రోడ్డును పరిశీలించి తగిన చర్యలు చేపడతామని అన్నారు.

# లక్షద్వీప్ లో కేంద్ర ప్రధకాల అమలుపై మాగుంట సమీక్ష






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 18**

అధ్యయన సందర్శన కార్యక్రమంలో భాగంగా గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంటు కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మంగళవారం కేంద్ర పాలిత ప్రాంతమైన లక్షద్వీప్ లో కమిటీ సభ్యులతో కలసి గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాలకు సంబందించిన పలు కేంద్ర పధకాల అమలుపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర పాలిత ప్రాంత లక్షద్వీప్ ప్రభుత్వం, రాష్ట్ర గృహ - పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆర్థికశాఖ మంత్రిత్వ, కవరట్టి స్మార్ట్ సిటీ, హడ్కో, యన్.బి.సి.సి., కెనర బ్యాంకు, తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. గృహ నిర్మాణం మరియు పట్టణ వ్యవహారాలకు సంబందించి స్వచ్ఛ్ భారత్ మిషన్ - అర్బన్, అమృత్, పి.యం. ఆవాస్. యోజన, పి.యం. ఎస్.వి.ఏ.నిధి పధకాలు మరియు కార్యక్రమాల పనితీరు - పురోగతి, కవరట్టి స్మార్ట్ సిటీలోని ఐ.సి.సి.సి.- ఎస్.పి.వి. నిర్వహణ, హడ్కో - యన్.బి.సి.సి. పనితీరుపై చర్చలు జరిపారు. ఈ చర్చలలో ప్రతినిధులు కోరిన సదుపాయాలు, చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానని వారికి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ప్రకాశం

## - వాటర్ షెడ్ పనుల్లో ఉత్తమ పని తీరుకు

## జాతీయస్థాయిలో రెండో స్థానం - కేంద్ర జలశక్తిశాఖ మంత్రి పాటిల్ చేతుల మీదగా

## అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ రాజాబాబు




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ నవంబర్ 18**

వాన నీటిని ఒడిసిపట్టడంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. అడుగంటిన భూగర్భ నీటి మట్టాన్ని తిరిగి ఆశవాహస్థితికి తీసుకురావడంలో సఫలీకృతమైంది. ఏకంగా కేంద్ర ప్రభుత్వమే మెచ్చి... ప్రశంసా పత్రం ఇచ్చి... శభాష్ అంటూ వెన్నుతట్టి అభినందించింది. ఔను... వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు కేంద్ర జలశక్తి శాఖ మురిసిపోయింది. జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ' రెండవ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం ' అవార్డును ప్రకటించింది. మంగళవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్.పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఈ అవార్డు అందుకున్నారు. ఆరవ జాతీయ ఉత్తమ జల పంచాయతీ అవార్డుకు కనిగిరి నియోజకవర్గం , పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ ఎంపికైంది.

**ఇదీ నేపథ్యం..!**

2022 - 23 సంవత్సరంలో జిల్లాలో డ్వామా ఆధ్వర్యంలో వాటర్ షెడ్ పథకంలో భాగంగా నీటి;;సంరక్షణ పనులను చేపట్టారు. వాటర్ షెడ్ నిధులు, ఇతర డిపార్ట్మెంట్ల భాగస్వామ్యంతో ఉత్తమ నీటి యాజమాన్య పద్ధతులు పాటించారు. ఇందులో భాగంగా ' రిడ్జ్ - టు - వ్యాలీ ' విధానంలో వివిధ రకాలైన సహజ వనరుల యాజమాన్యపు పనులు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో మరియు భూగర్భ జలమట్టాలను పెంపొందించడంలో ఉత్తమ పద్ధతులను పాటించారు. ఖండిత కందకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊట కుంటలు, డగవుట్ పాండ్స్, అమృత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా దాదాపు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిలువ చేశారు. ఇందుకుగాను 51 పనులకు దాదాపుగా రూ. 97 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఈ పనులలో సాధించిన పురోగతిని తెలియజేసేలా డాక్యుమెంటేషన్ చేయించి గత ఏడాది అక్టోబర్లో కేంద్రానికి నామినేషన్ పంపించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బృందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది. ఈ పథకం అమలులో జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా పనులను పర్యవేక్షించిన డ్వామా పీ.డీ. జోసెఫ్ కుమార్ ను కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు అభినందించారు.



# పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే

# పరువు నష్టం దావా వేస్తా

## పాతికేళ్ల వ్యాపారంలో ఎక్కడా తప్పటడుగులు వేయలేదు

## కందుకూరు అభివృద్ధికి సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 18**

హైదరాబాద్ లో తన రియల్ ఎస్టేట్ వ్యాపారానికి సంబంధించి జరుగుతున్న ప్రచారాలలో ఏ మాత్రం నిజం లేదని, పిచ్చి పిచ్చి గా మాట్లాడడం మానుకోకపోతే పరువు నష్ట దేవా వేయడానికి ఏమాత్రం వెనకాడ బోనని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరించారు. జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులు అనుమతులు ఇచ్చిన తరువాతే లేఅవుట్లు వేశామని చెప్పారు. కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ లోని కృష్ణారెడ్డిపేటలో 2017 లో 27 ఎకరాలు కొనుగోలు చేశానన్నారు. అందులో ఎలాంటి ప్రభుత్వ భూమి లేదని, స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీ అధికారులు స్థలాన్ని సర్వే చేసి అనుమతులు ఇచ్చారని తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను కూడా మీడియా సమావేశంలో ఎమ్మెల్యే చూపించారు. అయితే ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేసినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోపణ చేసే ముందు ఒక్కసారి వాస్తవాలు తెలుసుకుంటే బాగుండేదని అన్నారు. 25 సంవత్సరాల నుంచి తాను రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, సుమారు 100 ఎకరాల్లో లే అవుట్లు వేశానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వ్యాపారం చేశాను తప్ప ఎక్కడా తప్పటడుగు వేయలేదని చెప్పారు. నిజాయితీ, నిబద్ధతతో ఇన్నాళ్లుగా వ్యాపారం చేస్తూ వస్తున్నానని అన్నారు. మరోసారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘాటుగా హెచ్చరించారు. ఏదో విధంగా తనకు చెడ్డ పేరు తీసుకురావాలన్న నీచమైన ఆలోచనలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు. కందుకూరు అభివృద్ధికి సంబంధించి ఎక్కడా రాజీ పడకుండా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు తెలియజేశారు. ఆ విషయంలో ఎవరు సలహాలు, సూచనలు ఇచ్చినా తీసుకుంటామని చెప్పారు. అంతే తప్ప అభివృద్ధికి అడ్డుపడవద్దని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. పట్టణంలో రోడ్ల వెడల్పు పనులు వేగంగా జరుగుతున్నాయని, డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేసి సంక్రాంతి పండుగ లోపే ప్రజలకు కానుకగా అందించబోతున్నామని ఎమ్మెల్యే నాగేశ్వరావు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద రేపు డబ్బులు విడుదల చేస్తున్నారని అన్నారు. అలాగే ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం కింద 90 కోట్లను విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు చదలవాడ కొండయ్య ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కులగణనతోనే సామాజిక న్యాయం

## – సిపిఐ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 18**

సమాజంలో అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం, ఆత్మగౌరవం తగ్గాలంటే జనగణనలో కుల గణన చేపట్టి, ఆయా వర్గాలకు జనాభా ప్రాతిపదికన చట్టసభలలో ప్రాతినిధ్యం వహించేలా రిజర్వేషన్ కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం, దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను ఖండిస్తూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాత పాలన సాగుతుందన్నారు. అణచివేత, అంటరానితనం, కుల, మత వివక్ష, హింస పెట్రేగిపోతున్నాయన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ పరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వానికి పాతర వేస్తున్నారన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం ఎస్సీలపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, ఎస్టీలపై 12,960 కేసు నమోదు అయ్యాయని, మహిళలపై 4.48 లక్షల నేరాలు నమోదవడం విచారకరమన్నారు. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగటం పెరగటం ఆందోళనకరమన్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడటం అందరం చూసామన్నారు. మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టి, రక్షణ ప్రశ్నార్థకమైందన్నారు. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు, హత్యలకు తెగబడుతున్నారన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని, గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. తెలంగాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి, అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టి, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2026 జనవరి నుండి నిర్వహించే జన గణనలో కుల గణన కూడా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు బేగ్, రాష్ట్ర నాయకులు రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ, బీసీ సంఘాల నాయకులు మస్తాన్రావు మాట్లాడారు. అనంతరం డిఆర్ఓ ఓబులేసు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నల్లూరి మురళి, సిపిఐ నాయకులు ముత్తన అంజయ్య, ఎస్ డి సలార్, నూనె మోహన్రావు, ఉప్పుటూరి ప్రకాష్ రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరు పంట నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయాధికారి కే, నీరజ



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ నవంబర్ 18**

మండలంలోని వ్యవసాయం చేసే రైతులు తాము ఏపంటలు వేస్తున్నారో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, పంటల సాగు వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మండలంలోని వాదంపల్లి, అమానుగుడిపాడు, గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు మండలంలో రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ,రేపు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ రెండవ విడత నగదు మొత్తం ఏడు వేల రూపాయలు అర్హులైన రైతులకు ఖాతాలలో జమ చేస్తున్నట్లుగా తెలిపారు.ఎర్రగొండపాలెం మండలం లో మొత్తం 8519 రైతులకు 5.71 కోట్ల రూపాయలు జమ చేస్తున్నట్లుగా తెలిపారు.కంపెనీల ద్వారా మొక్కజొన్న మరియు పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు.రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంది.రసం పీల్చే పురుగుల నివారణకు ఒక ఎకరానికి 20 పసుపు మరియు బులుగు జిగురు అట్టలను మార్చుకోవాలని సూచించారు. రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయంగా మొక్క జొన్న, కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 18**

కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం శీలంవారిపల్లి లోని అంగన్వాడీ కేంద్రంలో మహిళా సాధికారత పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు సమతుల్య పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కౌలూరి రఫియా, కొట్టె ప్రసన్న, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజన మహిళ సుబ్బులమ్మ కుటుంబం



**ఉలవపాడు, పెన్ పవర్, నవంబరు 18:**

స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు గిరిజన మహిళ మాణికల సుబ్బులమ్మతో పాటు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉలవపాడు మండలం వీరేపల్లి పంచాయితీలోని ఎస్.టీ గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న మాణికల సుబ్బలమ్మ భర్త గత నెలలో అనారోగ్యంతో మరణించాడు. విషయం మృతుని కుటుంబ సభ్యులు స్థానిక నాయకులకు తెలియజేయడంతో, వెంటనే స్పందించిన వారు మృతుడుకి వస్తున్న పెన్షన్ తదుపరి నెలలోనే అతని భార్య సుబ్బులమ్మకు వచ్చేలా చేశారు. దీనితో సుబ్బులమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక నాయకులకు, ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం టీడీపీ నాయకులు సుబ్బులమ్మ ఇంటికి వెళ్లి భర్త డెత్ సర్టిఫికెట్ ను కూడా స్వయంగా ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఆదినారాయణరాజు, నతానీయేలు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహా మహిమాన్వితం గాయత్రి నామ స్మరణం

### ఘనంగా విశ్వ కళా భారతి వార్షికోత్సవం





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 18**

24 బీజాక్షరాలు గల గాయత్రి మహా మంత్రం అత్యంత మహా మహిమాన్విత మైనదని అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధర శర్మ పేర్కొన్నారు. ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమామహేశ్వర శర్మ ఆధ్వర్యంలో జరిగిన సంస్థ 24 వ వార్షికోత్సవ సభ భాగవత పద్యాల ఆలాపనతో.. రంగస్థలం కళాకారులు మార్తాటి ఈశ్వరి గోపాల్ రావు రంగస్థల పద్యాలాపనతో.. ఇలపావులూరి శేష శ్రీధర్ శర్మ గాయత్రి నామ వైభవ వివరణతో ప్రేక్షకులకు జ్ఞానానందాన్ని కలుగ చేసింది. శేష శ్రీధర్ శర్మ గాయత్రి మంత్ర జపం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, గాయత్రిని విశ్వామిత్రుడు ఎలా దర్శించగలిగాడు, గాయత్రి 24 తత్వాలు వాటి ప్రయోజనాలు వంటి ఎన్నో అంశాలను వివరించారు. అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ చేస్తున్న సాహిత్య కృషిని వక్తలు అభినందించారు. ఎన్ వి సీతారామ శర్మ... ఉషశ్రీ జ్యోతి ప్రజ్వలన చేశారు, జిల్లా ఖజానా శాఖ అధికారి అన్నా పంతుల జగన్నాథ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉప గ్రంథ పాలకురాలు కాళహస్తి సంపూర్ణ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యక్రమాలను నిర్వహించే వారికి తమ సంపూర్ణ సహకారాన్ని అంద చేస్తామని హామీ ఇచ్చారు. మార్తాటి ఈశ్వరీ గోపాల రావును విశ్వ కళా భారతి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. జిల్లా ఖజనా శాఖ అధికారి అన్నాపంతుల జగన్నాథ రావు.. జంధ్యాల కామేశ్వరి తదితరులు పోతన విరచిత భాగవత పద్యాలను హృద్యంగా మృదు మధురంగా ఆలపించి ప్రేక్షకులను అలరించారు, విశ్వ కళా భారతి సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ అయిదులను అతిథులను ఘనంగా సత్కరించారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పశు పోషకులు, పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 18**

పశు పోషకులు, పాడి రైతుల సంక్షేమ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేష కృషి చేస్తోందని సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో మంగళవారం ఉప్పలపాడు రైతు సేవా కేంద్రంలో పశు పోషకులకు, పాడి రైతులకు పశువుల దాణాను రైతు సేవా కేంద్ర సిబ్బంది సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో అందజేస్తున్న ఈ దాణా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు పశు, పాడి పరిశ్రమను మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు పశు సంవర్ధక రంగం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు రైతుల ఆర్థిక భారం తగ్గించే విధంగా పాలు కొనుగోలు ధరలను పెంచడం, పశువుల ఆరోగ్య సేవలను గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలు ప్రభుత్వ అమలు చేస్తుందని అన్నారు రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తమకు తోడుగా నిలవడం హర్షణీయమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రష్యా నారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, పశు పోషకులు, రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పొదిలి సి ఐ ను కలసిన బెల్లంకొండ దంపతులు



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 18,**

పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. రాజేష్ కుమార్ ను మంగళవారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి దంపతులు కలుసుకున్నారు. రాజేష్ కుమార్ ఇటీవలనే పొదిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బెల్లంకొండ శ్రీనివాసరావు, ఆయన సతీమణి విజయలక్ష్మి లు సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ముందుగా సీఐ రాజేష్ కుమార్ ను బెల్లంకొండ దంపతులు శాలువా కప్పి, పూల బొకే అందజేసి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ దంపతులతో పాటు బిజెపి నాయకులు దోర్నాల రమణారెడ్డి, ఎన్ నాగేశ్వరరావు, సయ్యద్ ఖాదర్ భాష, పువ్వాడ నాగేశ్వరరావు, షేక్ రఫీ తదితరులు కూడా పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసాల పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

## – ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 18**

డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పోలీసులు గాని, సీబీఐ, కస్టమ్స్, విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి భయపెట్టి, డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్ , ఓటిపి, ఇతర వ్యక్తిగత సమాచారం అడిగితే ఇవ్వొద్దని ప్రజలకు ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సూచించారు. ఇటీవలి కాలంలో ఆన్లైన్ మోసాలు జరుగుతున్నాయని, ఫ్రాడ్ కాల్ స్కామ్ ల ద్వారా సైబర్ మోసగాళ్ళు అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. నేరగాళ్లు ముందుగా ఆన్లైన్ ద్వారా మీ ఫోన్ నెంబరు, ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలు వంటి వ్యక్తిగత సమాచారాన్ని వివిధ మార్గాల ద్వారా సేకరించి, మీ పేరు, చిరునామా , ఆధార్ నెంబర్ తో మీ పిల్లలు/భర్త/కుటుంబ సభ్యులు తప్పు చేసి మా ఆధీనంలో ఉన్నారని లేదా మీ పాత అకౌంట్ లోన్స్ లో మోసం జరిగిందని, బ్లూ ఫిల్మ్స్ చూస్తున్నారని, మీ పేరుతో ఉన్న సిమ్ కార్డుతో మరొక వ్యక్తి నేరాలు చేశారని, సిబిఐ, ఈడి, కస్టమ్, ఏసీబీ అధికారుల్లా వాయిస్/వీడియో కాల్ చేసి అసలు అధికారుల్లా ప్రవర్తిస్తూ మీతో మాట్లాడుతారు. అచ్చం పోలీస్ ఇతర గవర్నమెంట్ అధికారుల మాదిరి పోలీస్ డిపార్టుమెంటు లోగోస్ కనపడేలా, సెట్టింగ్ వేసిన పోలీస్ స్టేషను, కోర్ట్ ల నుండి పోలీస్ యూనిఫామ్, కోర్టు జడ్జి డ్రెస్ లో కనిపిస్తూ మీతో మాట్లాడి, ఇంటరాగేషన్ చేస్తున్నట్లుగా నటిస్తూ, ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగి భయపెడుతూ, మీ బ్యాంక్ అకౌంట్లను కూడా ఫ్రీజ్ చేస్తామని, ఆర్బీఐ నుంచి అనుమతి తీసుకొచ్చామని చెప్పి నకిలీ లెటర్ చూపిస్తూ మీ అకౌంట్ లో ఉన్న డబ్బుని పోలీస్ డిపార్టుమెంటు ఖాతాల్లోకి ట్రాన్స్ఫర్ చేయాలంటూ అకౌంట్ వివరాలు చెప్తారని, నేరం చేయలేదని రుజువు అయ్యాక.. ఆ డబ్బును తిరిగి మీకు ట్రాన్స్ఫర్ చేస్తామని నమ్మించి సైబర్ మోసగాళ్లు మీ అకౌంట్ల నుండి లక్షల్లో కాజేస్తారన్నారు. ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరని, అలా మీకు తెలియని వాళ్ళ నుండి అనుమానాస్పదంగా వీడియో కాల్స్ వస్తే కాల్ లిఫ్ట్ చేయకపోవడమే ఉత్తమమని, ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రెడ్డిచర్ల ప్రభుత్వ హోమియో వైద్యశాలను సద్వినియోగం చేసుకోవాలి

### శస్త్ర చికిత్సలకుతప్ప, అన్ని రకాల వ్యాధులకు మందులు లభ్యం.

### క్యాన్సర్ ,హెచ్ఐవి , బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు అందుబాటులో మందులు.

### హోమియో మందులపై నమ్మకం, అవగాహన పెంచుకోవాలి- డాక్టర్ అంగం ప్రసాద్.





**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 18**

కొమరోలు మండలం రెడ్డిచర్లలో గల ప్రభుత్వ హోమియో ఆసుపత్రి సేవలను మండలంలోని రోగులు సద్వినియోగం చేసుకోవాలని హోమియో వైద్యాధికారి అంగం ప్రసాద్ తెలిపారు. రెడ్డిచెర్లలో గత 20 ఏళ్లుగా ప్రభుత్వ హోమియో వైద్యశాల నిర్వహిస్తున్నారు. డాక్టర్ అంగం ప్రసాద్ గత ఏడాదిగా ఆసుపత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తూ, రోగులకు సేవలు అందిస్తూ పలువురి తో ప్రశంసలు పొందుతున్నారు. డాక్టర్ ప్రసాద్ పెన్ పవర్ ప్రతినిధి తో మాట్లాడుతూ ,ప్రభుత్వ హోమియో వైద్యశాలలో అన్ని రకాల వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్యాన్సర్, హెచ్ఐవి , షుగర్, బీపీ, థైరాయిడ్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధులకు కూడా మందులు తమ ఆసుపత్రిలో ఉన్నాయని ఆయన చెప్పారు. శస్త్ర చికిత్సలకు తప్ప అన్ని రకాల వ్యాధులను నయం చేసే అధునాతనమైన, నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే హోమియో మందులపై రోగులకు నమ్మకం, అవగాహన ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన తెలిపారు. హోమియో మందులపై అవగాహన, నమ్మకం ఉన్న అనేకమంది ధనవంతులు కూడా ఆసుపత్రికి వచ్చి దీర్ఘ కాలిక వ్యాధులతోపాటు అన్ని రకాల వ్యాధులకు మందులు పొంది వ్యాధులు నయం చేసుకుంటూ ఉన్నారంటూ పలువురు రోగులను ఆయన ఉదహరించారు. మందులు వేసుకున్న నిమిషాల్లోనే వ్యాధి నయం కావాలనే ఆలోచనతో రోగులు అల్లోపతి మందుల వైపు ఆకర్షితులవుతున్నారని ,అయితే అల్లోపతి మందుల వలన వ్యాధి నయం కావడంతో పాటు సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉండే అవకాశం ఉన్నదని తెలిపారు .కానీ హోమియోపతి మందులు పనిచేయటం ఒకటి రెండు రోజులు ఆలస్యమైనప్పటికీ, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, తప్పనిసరిగా వ్యాధి నయమవుతుందని ఆయన తెలిపారు. హోమియో వైద్యశాల ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా పనిచేస్తూ రోగులకు అందుబాటులో ఉంటున్నదని, రోజుకు సగటున 40 నుంచి 50 మంది రోగులు ఆస్పత్రికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని హోమియో వైద్యాధికారి ప్రసాద్ తెలిపారు. కావున రెడ్డిచర్ల పంచాయతీలోని గ్రామాల రోగులతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రెడ్డిచెర్ల లోని ప్రభుత్వ హోమియో ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకొని వ్యాధులు నయం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని డాక్టర్ ప్రసాద్ తెలిపారు. ఇక రెడ్డి చర్ల ప్రభుత్వ హోమియో వైద్యశాలలో కాంపౌండర్ పోస్టు మూడు ఏళ్లుగా ఖాళీగా ఉంటున్నదని, ఆ పోస్టు ను వెంటనే భర్తీ చేయాలని ఆ ప్రాంత రోగులు కోరుతున్నారు.

## అన్నదాత సుఖీభవ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి

### ఏవో షేక్ మహమ్మద్.





**పెన్ పవర్, కంభం నవంబర్ 18**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నేరుగా అన్నదాత సుఖీభవ సొమ్ము జమ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ మహమ్మద్ తెలిపారు. మంగళవారం కంభం మండలంలోని లింగాపురం యర్రబాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రేపు అన్నదాత సుఖీభవ 5 వేల రూపాయలు మరియు పిఎం కిసాన్ 2000 రూపాయలు మొత్తం 7000 రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నేరుగా జమ చేయబడతాయని రైతులకు తెలియజేశారు. మండలంలో 4816 మంది రైతులకు మరియు 3755 మంది రైతులకు పీఎం కిసాన్ నిధులు జమవుతున్నట్లు తెలిపారు.

## రిఫ్రెషర్ టీచ్ టూల్ ట్రైనింగ్



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 18**

మండల కేంద్రంలోని రెండు రోజులు రిఫ్రెషర్ టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మంగళవారం జరుగుతుంది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు కోర్సు డైరెక్టర్లుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ బి. మస్తాన్ నాయక్ , మాస్టర్ ట్రైనర్లుగా షేక్. రహమత్ , డుమావత్ బాలకృష్ణ నాయక్ మండలంలోని టీచ్ టూల్ అబ్జర్వర్స్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ సార్ మాట్లాడుతూ టీచ్ టూల్ ప్రోగ్రాం ద్వారా ఉపాధ్యాయులు భోదన నైపుణ్యాలు పెంపొందించుకొని విద్యార్థులకు మంచి బోధన అందించవలసినదిగా కోరడమైనది. అలాగే టీచ్ టూల్ అబ్జర్వర్స్ అందరూ తరగతి గది పరిశీలన చక్కగా చేసి, మంచి ఫలితాలు సాధించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి గారు, ఆర్పీలు షేక్ రెహమత్ , బాలకృష్ణ నాయక్ మరియు అబ్జర్వేర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

## పొదిలి పట్టణ టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షేక్ ఖాసిం



**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 18,**

పొదిలి పట్టణ తెలుగు దేశం పార్టీ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్. ఎం. ఖాసీం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నియమించినందుకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధితోపాటు పార్టీ కి సంబంధించిన కార్యక్రమాలను సక్రమంగా జరిపించుతానని తెలిపారు. పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన ఖాసీం కు పలువురు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### కళాశాల డీన్ డాక్టర్ వీరన్న గౌడ్

**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 18**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అన్నారు. కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 2025 లో భాగంగా మూడవరోజు పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవరణంలో మరియు శీలంవారిపల్లి గ్రామంలో రోడ్లను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలోని ప్రజలకు సూచించారు.



# జయహో... కందుల!!

## ఎమ్మెల్యే పుట్టినరోజును పండుగల జరుపుకున్న నాయకులు





**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 18**

మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పుట్టినరోజు వేడుకలను పొదిలిలో తెలుగుదేశం నాయకులు పండుగల జరుపుకున్నారు పండుగలా జరుపుకున్నారు. రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ ల ఆధ్వర్యంలో కందుల పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టినరోజును ఎంతో ఘనంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఎమ్మెల్యే కందులకు అత్యంత విశ్వాస పాత్రుడిగా పేరు తెచ్చుకున్న వరికుంట్ల అనిల్ కుమార్, గునుపూడి భాస్కర్ ల నేతృత్వంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పొదిలికి విచ్చేసిన ఎమ్మెల్యే కందుల తన పుట్టినరోజు వేడుకలు జరుగుతున్న తీరును గమనించి, సంతోషాన్ని వ్యక్తపరిచారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల ఉత్సాహాన్ని చూసిన ఎమ్మెల్యే కందుల పులకించి పోయారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల వెన్నంటే ఉండే వారి రుణం తీర్చుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కందుల పుట్టినరోజు వేడుకలు లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు ఆ పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. పొదిలిలో సోమవారం నాడు కందుల పుట్టినరోజు వేడుకలను చూసిన ప్రజలు ఎమ్మెల్యే కందుల పట్ల పార్టీ శ్రేణులు చూపిస్తున్న అభి మానానికి అభినందించారు.

## విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రవేశం ఉండాలి



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 18**

గిద్దలూరు పురపాలక సంఘంపరిధిలోని శాఖా గ్రంధాలయ వారోత్సవాల్లో భాగముగా ఐదవ రోజు మంగళవారంనాడు గ్రంథాలయంలో బాలికలకు భరతనాట్య ప్రదర్శన నిర్వహించి పాఠకులను అబ్బుర పర్చారు ఈ.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి .స్వరూప రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని సంగీతం నృత్యం చిత్రలేఖనం వంటి కళలు మానసిక వికాసానికి దోహద పడ తాయని , ప్రధానంగా విద్యార్థులు చారవాణిలకు దూరంలో ఉండాలని హితవుపలికారు. ఎస్ .నారాయణ రెడ్డి మాట్లా డుతూ ప్రతి ఒక్కరిలో ఎదోఒక్క ప్రతిభ అంతర్లీనంగా దాగి ఉంటుందని దానిని వెలికి తీసినప్పుడే అద్భుత మైన ఫలితాలు సాధిస్తారని వాటికి మెరుగుపెట్టాల్సిన భాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎన్ ప్రసన్న కుమారి గ్రంథాలయ అభి వృద్ధి కమిటీ అధ్యక్షులు బి.రామిరెడ్డి ప్రధాన కార్యదర్శి జి కిషోర్ కార్యదర్శి ఎస్డి ఫరూఖ్ విశ్రాంత ఉద్యోగులు కే .తిరుపతి రెడ్డి ఏం కాశీశ్వరరావు డి.నారాయ ణరెడ్డి పి. వెంకటరామిరెడ్డి పి. జయరావ్ డి.ముసల్ రెడ్డి భరతనాట్యం ప్రదర్శన చేసిన తల్లి దండ్రులు పాఠకులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం - ప్రతిజ్ఞ చేసిన యువత





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 18**

నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం డి.ఏ. పాలిటెక్నిక్ కళాశాలలో అవగాహన ప్రతిజ్ఞ చేశారు. కేంద్ర ప్రభుత్వ పంజాబ్, అమృత్సర్ నుండి నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవాన్ని వేడుకలు జిల్లా యంత్రాంగం వర్చువల్ గా కార్యక్రమం దామరచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో విద్యార్థులు, యువతతో మాదక ద్రవ్యాలు కు దూరంగా ఉండేలా ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు, ఈగిల్ టీమ్ అధికారులు , రిటైర్డ్ ఎస్. పి. బి. రవి చంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ యన్. శ్రీనివాస రావు, అధ్యాపక బృందం, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఆరోగ్యకరమైన జీవనం సాగించేందుకు ప్రేరేపించే అంశాలతో రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిపుణులైన రిసోర్స్ పర్సన్ తో విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 1,200 మంది విద్యార్థులు, ప్రజలు పాల్గొని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు ప్రతిజ్ఞ చేశారు.

## రాచర్ల తహశీల్దార్ కార్యాలయాన్ని తనికీ చేసిన ఆర్ డి ఓ



**గిద్దలూరు పెన్ పవర్ నవంబర్ 18**

మార్కాపురం ఆర్డీఓ వెంకట శివరామి రెడ్డి మంగళవారం రాచర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అందించబోయే అన్నదాత సుఖీభవ పథకం కార్యక్రమాల ఏర్పాట్లు పరిశీలించేందుకు రాచర్ల తహసీల్దార్ కార్యాలయానికి ఇంచార్జ్ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి మంగళవారం వచ్చారు. సీఎం చంద్రబాబు కడపలో కమలాపురం లో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా బుధవారం ప్రారంభించబోతున్నారని గిద్దలూరు నియోజకవర్గం లోని 6 మండలాలలో కూడా ప్రతి రైతు సేవ కేంద్రంలో అన్నదాత సుఖీభవ పథక ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని వెంకట శివరామిరెడ్డి తెలిపారు. గిద్దలూరు నియోజకవర్గం లో దాదాపు 25 కోట్ల రూపాయలకు పైగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందించబోతున్నామని ఇక రాచర్ల మండలంలో రైతులకు మూడు కోట్లకు పైగా నిధులు ప్రభుత్వం నుండి అందుతాయని ఇన్ఛార్జ్ ఆర్డిఓ వెల్లడించారు.

# పేదల కోసం పాలించిన నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్

**మార్కాపురం పెన్ పవర్ ఆర్.సి నవంబర్ 18**

వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 104,108 కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సేవ చేశారని, అదే బాటలో వైయస్ జగన్ రెడ్డి పేదల వైద్య విద్య, వైద్యం కోసం 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చిన పేదల పక్షపాతి అని నియోజకవర్గ ఇన్చార్జి అన్నా రాంబాబు,వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి,నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకే వెంకటరెడ్డి అన్నారు. మార్కాపురం మండలం గోగులదిన్నె (కందివారిపల్లి) లో వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చెంచిరెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్ సీపీ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రానికి మంజూరు చేయించి అందులో 5 కళాశాలలు నిర్మాణం పూర్తి చేయించారని, అయితే చంద్రబాబు స్వార్థంతో తన వారి కోసం వాటిని ప్రైవేట్ పరం చేసేందుకు కుట్రపన్నడం దారుణమని మండిపడ్డారు. పీపీపీ విధానాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నా చంద్రబాబు ప్రైవేటీకరణ దిశగా జీఓలు తేవడం దారుణమన్నారు. కేవలం రూ.5 వేల కోట్లతో



కళాశాలలను ఈ విద్యా సంవత్సరానికి సిద్ధం చేసేందుకు అవకాశం ఉన్నా ఆదిశగా కూటమి నాయకులు ఆలోచన చేయడంలేదని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్పరం చేయడం చంద్రబాబుకు అలవాటేనని, తన



అనుంగులుకు విద్యపై పెత్తనం ఇచ్చేందుకే ప్రైవేట్ పరం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనంపై ముగ్గురి ప్రయాణం మహా ప్రమాదకరం

### పొదిలి ఎస్ ఐ వేమన స్పష్టం




**పొదిలి, పెన్ పవర్, నవంబర్ 18**

ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం మహా ప్రమాదకరమని పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి. వేమన హెచ్చరించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆయన మోటారు వాహన చట్టం గురించి వివరించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం ప్రమాద కరంతోపాటు చట్టరీత్యా నేరమని ఎస్సై వేమన చెప్పారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎంతో ఎక్కువగా ఉంటాయన్నారు. ద్విచక్ర వాహనదారులు మోటారు చట్టం, రోడ్డు నియమ నిబంధనలను పాటించడం ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ ఐ వేమన సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత చింతించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం ఉండబోదని ఆయన చెప్పారు. రోడ్డు నియమ నిబంధనలను పాటించడం మన అందరి బాధ్యతగా ఎస్ ఐ వేమన గుర్తు చేశారు. అలాకాకుండా ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణిస్తే, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని ఎస్ ఐ వేమన హెచ్చరించారు.

## గ్రంథాలయ వార్షికోత్సవాల్లో విద్యార్థుల ఉత్సాహం





**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 18**

58వ గ్రంథాలయ వార్షికోత్సవాల సందర్భంగా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు వెలిగండ్లలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. మంగళవారం 5వ రోజు కార్యక్రమంలో గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్ నేతృత్వంలో కేజీబీవీ జూనియర్ కళాశాల, సాయి వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు, కుర్చీల ఆట, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ జూనియర్ కళాశాల ఇన్చార్జి ఎస్ఓ కొండమ్మ, డ్రిల్ మాస్టర్ జోత్స్న, టీచర్స్, సాయి వికాస్ పాఠశాల టీచర్స్ ధనలక్ష్మి, రజిత, అనిత, సులామితి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు పోషకులకి అండగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం

### కోనంగి వెంకటకొండయ్య




**సి ఎస్ పురం, పెన్ పవర్ నవంబర్ 18**

మండలంలోని బోయమడుగుల సచివాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో రైతు సేవా కేంద్రం సిబ్బంది సమక్షంలో ప్రభుత్వము అందజేసిన 50 శాతం సబ్సిడీతో పశువుల దాణాను పశు పోషకులకు టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి కోనంగి వెంకటకొండయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పశు పోషకులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక పథకాలను అమలు చేస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా రైతులకు మరింత ఉపయోగం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎనుమల రమణారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ పి విజయ్, ఆవుల చిన్నమహాలక్ష్మయ్య, పి ఎం సి చైర్మన్ వెంకటరమణయ్య , రైతులు పాల్గొన్నారు.

## క్లెయిమ్ ఫారాల విచారణ వారంలోగా పూర్తి చేయాలి - డి ఆర్ ఓ ఓబులేసు ఆదేశం






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ నవంబర్ 18**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగముగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8 లు వారం రోజులలో ఎంక్వయిరీలు పూర్తిచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఒంగోలు నియోజక వర్గానికి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి సూపర్వైజర్లు, బిఎల్ఓ లతో జరిగిన సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు పాల్గొని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన లో భాగంగా 2002 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు లోని పేర్లు, ప్రస్తుతం 2025 సంవత్సరము యొక్క ఓటరు లిస్టు లోని పేరులకు మ్యాప్పింగ్ ప్రక్రియ చేయాలన్నారు. చేయాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న క్లెయిమ్ ఫారం 6,7,8 లు వారం రోజులలో ఎంక్వయిరీలు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ.. ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, ఒంగోలు, కొత్తపట్నం తహసిల్దార్లు పిన్నిక మధుసూధన రావు, శాంతి, ఎఈఆర్ఓ లు రామానాయుడు, సలోమి, భూపాల్ రెడ్డి, రాజశేఖర్ రావు, బాబురావు, సుధాకర్ రావు, సూపర్వైజర్లు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికట్ల వద్ద గుర్తు తెలియని మృతదేహం కలకలం



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 18**

కొనకనమిట్ల మండలం చిన్నారికట్ల విద్యుత్ కేంద్రం వద్ద మంగళవారం ఉదయం గుర్తు తెలియని మృతదేహం కనిపించడంతో స్థానికంగా కలకలం సృష్టించింది.విద్యుత్ స్టేషన్ ఆవరణంలో పడివున్న శవాన్ని చూసిన స్థానిక ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న ఎస్సై శ్రీకాంత్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.పోలిసులు తెలిపిన వివరాల మేరకు మృతి చెందిన వ్యక్తి పామూరు టౌన్ అంకాలమ్మ వీధికి చెందిన సోమిశెట్టి శ్రీరాములు (70) గా గుర్తించారు.మృతదేహం అక్కడికి ఎలా చేరిందో మరణానికి గల కారణాలేంటి అనేవి ఇంకా మిస్టరీగానే ఉన్నాయని పోలీసులు తెలిపారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి,కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలియచేసారు.స్థానికంగా ఈ ఘటనపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు.


## నేడే అన్నదాత సుఖీభవ



అన్నదాత సుఖీభవ -పి ఎమ్ కిసాన్ స్కీమ్ రెండవ విడత విడుదల సందర్భంగా శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గం లోని వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గంలో రెండవ విడతలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 37,649 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 18.82 కోట్లు, అలాగే పి ఎమ్ కిసాన్ పథకం ద్వారా 32,762 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 6.55 కోట్లు జమ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మన నియోజకవర్గంలోని గిద్దలూరు మార్కెట్ యార్డు లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. లబ్ధిదారులు అందరూ కార్యక్రమానికి హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని రైతులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైతుల వైపు మోడీ సర్కారు

### అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధుల విడుదల



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 18**

ప్రతి రైతు కుటుంబం అభ్యున్నతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు మరియు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం రెండో విడత నిధులు విడుదలకు మరొక అడుగు ముందుకేసిందని దోర్నాల మండల మాజీ బీజేపీ అధ్యక్షులు సురవరం వీరా రెడ్డి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. బిజెపి మండల మాజీ కన్వీనర్ సూరవరం వీరారెడ్డి మాట్లాడుతూ ఏటా రైతుకు రూ.20,000 ఆర్థిక సాయం అందించాలన్న పరిపాలనా సంకల్పాన్ని నిలబెట్టుకుంటూ మొదటి విడతగా రూ.7,000 ః 2025 ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం రేపు రెండో విడత నిధులు 46.86 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేస్తూ విడుదలకు సిద్ధం అయిందని తెలిపారు.

## చిల్ల చెట్లను తొలగించిన మండల అధ్యక్షులు



**దొనకొండ నవంబర్ 18 పెన్ పవర్ :**

స్థానిక మండలంలోని బొబ్బపురం మరియు బ్రహ్మ రావు పేట వివిపురం సాయిబాబా గుడి మరియు బాధాపురం పలు బజార్లలో రోడ్లకు ఇరువైపులు ఉన్న చిల్ల చెట్లను తొలగించడం భాగంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోడీ ఆంజనేయులు జెసిబి ద్వారా పలు రహదారులను శుభ్రం చేయడమైనది. మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు చిలకంప విపరీతంగా దారులు మోసపోవడంతో జంగిల్ ప్లేయర్లో భాగంగా గత మూడు రోజుల నుండి జెసిబి సహాయంతో ప్రజలకు సౌకర్యార్థం పిచ్చి కంపనను తొలగించి వారికి రహదారి క్లియర్ చేయడమైనది. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు అధ్యక్షుని అభినందనలతో హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కొమ్ముతోటి సుబ్బయ్య తోహీద్ మస్తాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి హత్య కుట్రకు.. కుట్రదారులు ఎవరు....

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు రౌడీషీటర్లు ప్లాన్ చేసిన విషయం బయటపడి దాదాపు మూడు నెలలవుతుంది. అయితే తనపై ఒక రాజకీయ పార్టీకి చెందిన వారు తన హత్యకు కుట్ర చేశారని అప్పట్లో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. రౌడీషీటర్ శ్రీకాంత్ కు ప్రధాన అనుచరుడైన జగదీష్ అనే వ్యక్తి సహచర మిత్రులతో మాట్లాడుతున్న వీడియో అప్పట్లో వైరల్ గా మారింది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను చంపేస్తే డబ్బే డబ్బు అంటూ వారు మద్యం మత్తులో మాట్లాడుకుంటున్న వీడియో వైరల్ అయింది. దీంతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర జరిగినట్లు తేలిందని పోలీసులు భావించారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేశారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని చంపించాలనుకుంటున్నదెవరు? వారికి డబ్బులు ఇస్తామన్నది ఎవరు? అన్నది పోలీసుల విచారణ చేపట్టారు. కోటంరెడ్డి అనుచరులు మాత్రం తమ ఎమ్మెల్యే ను హత్య చేయడానికి వైసీపీ ముఖ్యనేత ఒకరు ప్లాన్ చేశారని చెబుతున్నారు.. అయితే మూడు నెలలవుతున్నా ఆ వైసీపీ ముఖ్య నేత ఎవరన్నది బయటకు రాలేదు. సింహపురి రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన ఈ ఘటన పై ఆ వైసీపీ నేతలు ఎవరన్నది ఇప్పటికీ తేలలేదు. కోటంరెడ్డి అనుచరులు చేసిన ఆరోపణల్లో నిజం లేదా? లేకపోతే పోలీసులు ఎందుకు ఇంతవరకూ ఆ నేతను బయటకు తీసుకురాలేకపోయారన్న ప్రశ్న వినపడుతుంది. అయితే పోలీసుల విచారణలో మాత్రం రౌడీషీటర్లు మాత్రమే స్కెచ్ వేసినట్లు తేలిందని చెబుతున్నారు.. అందకుంటే ఇలా చేయండి వైసీపీ ముఖ్య నేత అంటూ... తనను చంపేందుకు వైసీపీ నేతలు కొందరు కుట్ర చేశారన్న అనుమానాలు కలుగుతున్నాయని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మీడియాతో చెప్పారు. దీనిపై నెల్లూరు జిల్లా ఎస్పీకూడా స్పందించారు. తాము కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోను చూశామని, రౌడీ షీటర్ శ్రీకాంత్ అనుచరుడు జగదీష్ ఈ వ్యాఖ్యలు చేయడం వెనక ఎవరున్నారన్న దానిపై తాము దర్యాప్తు చేస్తామని చెప్పారు. కానీ నెలలు గడుస్తున్నా తేలకపోవడంతో వైసీపీ నేత హస్తం ఉన్నది ఉత్తదేనని తేలిపోయిందని ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ వీడియోను ఉపయోగించుకున్నారంటూ వైసీపీ నేతలు అంటున్నారు. మొత్తం మీద కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పై హత్యకు స్కెచ్ రౌడీషీటర్ల పనేనని అనుకోవాల్సి ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# కొత్త నేతలపై దృష్టి...

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

వైసీపీ అధినేత జగన్ కు ఒక అభిప్రాయం మాత్రం మైండ్ లో నుంచి ఇంకా పోలేదు. దారుణమైన ఓటమి తర్వాత కూడా జగన్ మాత్రం ఆ మైండ్ సెట్ ను మార్చుకోవడం లేదు. అదే తన బొమ్మతోనే గెలుస్తారనుకోవడం. అది జగన్ భ్రమ. 2019లో గెలిచింది తనవల్లనేనన్న భ్రాంతి నుంచి జగన్ ఇంకా బయటపడటం లేదు. నాడు జగన్ పార్టీ గెలుపునకు అనేక కారణాలున్నాయి. తెలుగుదేశం పార్టీ ఒంటరిగా పోటీ చేయడం, జనసేన మరో కూటమితో జట్టు కట్టడం, బీజేపీ సొంతంగా పోటీ చేయడం ఇలా జగన్ కు 2019 ఎన్నికలు అలా కలసి వచ్చాయి. జగన్ పాదయాత్ర కొంత మేరకు పనిచేసి ఉండవచ్చు. కానీ నియోజకవర్గాల్లో అభ్యర్థులే జయాపజయాలకు కీలకమని ఎన్నో ఎన్నికలు తేల్చి చెప్పాయి.ఆంధ్రప్రదేశ్ అందులోనూ విభజన తర్వాత పూర్తిగా కులాల వారీగా చీలిపోయింది. సామాజికవర్గాల వారీగా ఓటర్లు చీలిపోయి ఉన్నారు. అలాగని ప్రతి సామాజికవర్గంలో గంపగుత్తగా ఓటర్లు జగన్ కే పట్టం కట్టరు. చంద్రబాబుకు కూడా జై కొట్టరు. కానీ స్థానికంగా వారికి అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అభ్యర్థులే కీలకమవుతారు. మొన్నటి ఎన్నికల్లో కేవలం పదకొండు సీట్లు మాత్రమే రావడానికి జగన్ ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయాలు యాభై శాతం ఉంటే.. మిగిలిన యాభై శాతం ఓటమి స్థానిక ఎమ్మెల్యేల పనితీరుపైనే ఉందన్నది కూడా వాస్తవం. అందుకే ఎమ్మెల్యే అభ్యర్థులే కీలకం. పార్టీ, పార్టీ అధినేత పది శాతం వరకూ మాత్రమే విజయానికి ప్లస్ గా మారతారు. .. అందకుంటే ఇలా చేయండి పాదయాత్ర చేసినందున... మిగిలిన విషయాల్లో మాత్రం స్థానిక రాజకీయాలే ప్రభావితం చేస్తాయి. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం, స్థానికంగా ఉండే సమస్యలపై గళం విప్పడం, వారి వ్యక్తిగత సమస్యలను సత్వరమే పరిష్కరించడం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ లంచాల బారిన పడటం వంటివి ఎక్కువగా ఎన్నికల్లో ప్రభావితం చేస్తాయి. అందుకే వైసీపీ అధినేత జగన్ కూడా తాను మళ్లీ పాదయాత్ర చేస్తే అధికారంలోకి వస్తామని అనుకోవడం ఒక రకంగా పార్టీకి తన బొమ్మే ఫైనల్ అని తేల్చి చెప్పడమేనంటున్నారు. పాదయాత్ర వల్లనే గతంలో కొందరు అధికారంలోకి ఉండివచ్చు. కానీ కేవలం పాదయాత్ర వల్లనే అధికారంలోకి రారన్నది కూడా అనేక రాష్ట్రాల్లో స్పష్టమయింది. బీహార్ లో ప్రశాంత్ కిషోర్, మధ్యప్రదేశ్ లో నాడు దిగ్విజయ్ సింగ్ పాదయాత్రలు చేసినా అధికారంలోకి రాలేకపోయిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ స్థాయిలో మంచి నాయకత్వాన్ని ఎంపిక చేయడమే విజయానికి అసలు మార్గమని పలువురు సూచిస్తున్నారు.

# అడగడుగునా అడ్డంకులు...

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవం ఉన్న నాయకుడు. అందులో ఏమాత్రం సందేహం లేదు. విజన్ ఉన్న లీడర్ కూడా. అయితే విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ఆయన ఎంతవరకూ గట్టున పడేయగలరన్నదే ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో కలుగుతున్న అనుమానం. హైదరాబాద్ వేరు. ఒక నిర్ణయం తీసుకున్నా.. అప్పటికే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని ప్రాంతాల ప్రజలకు అది అనుకూలమైన నివాసయోగ్య ప్రాంతంగా ఉండటం, వాతావరణం అనుకూలత ఇన్ని ప్లస్ పాయింట్ల మధ్య చంద్రబాబు సక్సెస్ సాధించి ఉండవచ్చు. కానీ అమరావతి విషయంలో సక్సెస్ సాధించడం అంత సులువు కాదన్నది వాస్తవం పొలాల్లో రాజధాని నిర్మాణాలను చేపట్టడమే ఒక సాహసోపేతమైన నిర్ణయం. రాజధాని నిర్మాణానికే ఏళ్లు పడుతుంది. భవన నిర్మాణాలకు తరచూ వచ్చే వానలు, సంభవించే పనులు వంటివి సహకరించకపోవచ్చు. ప్రకృతి కూడా రాజధాని నిర్మాణానికి అంత అనుకూలంగా ఉండదు. అదే సమయంలో ఎ నుంచి మొదలుపెట్టి ఎక్కడ వరకూ వెళ్లాలన్నదిఎవరికీ తెలియని పరిస్థితి. రాజధాని నిర్మాణం పూర్తి అంటే కేవలం నాలుగు భవనాలు నిర్మించితే సరిపోదు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కావాలి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సహకరిస్తుంది కాబట్టి గుడ్డిలో మెల్ల. కానీ ఎన్ని కోట్లని అప్పులు తెచ్చి అక్కడ అభివృద్ధి చేస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నఅందకుంటే ఇలా చేయండి మరో మూడేళ్లలో ఎన్నికలు... ఎందుకంటే మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. అప్పుడు కూటమిలో ఉన్నప్పటికీ ఈసారి రాజకీయ అవసరం బీజేపీకి వచ్చే ఎన్నికల్లో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. రాజకీయ అవసరం, టీడీపీ మద్దతు అవసరమైతేనే రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అదీ నిధులు ఇచ్చి కాదు.. రుణాలు తీసుకోవడంలో వెసులుబాటు మాత్రమే. కానీ వచ్చే ఎన్నికల్లో మోదీ పార్టీకి బంపర్ మెజారిటీ వచ్చి ఏపీ పార్టీల రాజకీయ అవసరం లేకపోతే మాత్రం రాజధాని కాదు కదా.. ఏపీ వైపు కూడా కేంద్ర ప్రభుత్వం చూసే అవకాశముండదు.అందుకే రాజధాని నిర్మాణం మాత్రం చంద్రబాబుకు ఒక సవాల్ అని చెప్పాలి. చెప్పినంత సులువు కాదు. ఆదేశాలు ఇచ్చినంత ఈజీ కాదు.అన్నీ సహకరించాలంటే అందుకు చాలా సమయం కావాలి. కావాల్సిన నిధులు కావాలి. మరి ఇవన్నీ దక్కాలంటే ఎన్నేళ్లన్నది మాత్రం ఎవరికీ తెలియదు.

# కమలానికి తెలుగు రాష్ట్రాల్లో.. పట్టని చిక్కు

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



ఊరంతా ఆనందం.. కానీ మన ఇంట్లో లేదు అన్నట్టు ఉంది తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ వ్యవహారం. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆ పార్టీ హవా చాటుతోంది. ముఖ్యంగా ఉత్తర భారతదేశంతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో సైతం అధికారంలోకి రాగలుగుతోంది. కానీ దక్షిణ భారతదేశంలో.. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి ఎంత మాత్రం మెరుగుపడడం లేదు. మిత్రుల సాయంతో పర్వాలేదనిపిస్తోంది. కానీ సొంతంగా ఎదగాలన్న క్రమంలో చతికల పడుతోంది. బిజెపికి మాత్రమే ఎందుకు ఈ పరిస్థితి అనేది ఒక వాదన. నాయకుల మధ్య సమన్వయ లోపమే ఈ పరిస్థితికి కారణమన్నట్టు విశ్లేషణలు ఉన్నాయి. బీహార్లో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించడంతోపాటు ఎన్డీఏ తిరుగులేని విజయం సాధించడంతో.. తెలుగు రాష్ట్రాల్లో సరికొత్త చర్చ ప్రారంభం అయింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంకెప్పుడూ సంబరాలు అని ఎక్కువమంది పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు.ఏపీలో బిజెపి అభివృద్ధి అనేది ఇప్పట్లో జరిగే పనిలా కనిపించడం లేదు. ఎందుకంటే క్షేత్రస్థాయిలో ఆ పార్టీ బలం పెరగడం లేదు. దీనికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇక్కడ బలమైన రెండు ప్రాంతీయ పార్టీలు హవా చూపిస్తున్నాయి. వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయానికి ఏపీలో బిజెపి ఎంట్రీ ఇచ్చింది. విశాఖలో జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 1982లోనే బిజెపి విజయం సాధించింది. కానీ తరువాత సొంతంగా ఎదిగే ప్రయత్నం చేయలేదు. బిజెపి విధానాలు ఏపీ ప్రజల్లోకి బలంగా వెళ్లలేదు. జాతీయస్థాయిలో బిజెపి అవసరార్థం ఏపీలో ఉన్న రాజకీయ పొత్తులతో బిజెపిని గెలిపించాయే తప్పించి.. బిజెపి సొంతంగా ఎదిగిన దాఖలాలు మాత్రం ఏపీలో లేవు. 2019 ఎన్నికల్లో కనీసం ఆ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదు. 2024లో తెలుగుదేశం, జనసేనతో జతకట్టడంతో 8 ఎమ్మెల్యే సీట్లు, మూడు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ ప్రాతినిధ్యం పెంచుకుంది. 2029 ఎన్నికల్లో ఇదే పొత్తు కొనసాగితే పరవాలేదు కానీ.. పొత్తు లేకుంటే మాత్రం ఒక్క సీటు కూడా బిజెపి గెలిచే అవకాశం లేదు.ఏపీతో పోల్చుకుంటే తెలంగాణలో బిజెపి అభివృద్ధికి చాలా రకాల అవకాశాలు వచ్చాయి. అక్కడి ప్రజలు బిజెపిని ఆదరించారు కూడా. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పటినుంచి తెలంగాణలో బిజెపి అభివృద్ధి కావడం ప్రారంభం అయింది. క్రమేపీ తన ప్రాతినిధ్యాన్ని పెంచుకుంటూ వచ్చింది. అయితే 2023లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన నాటి నుంచి బిజెపి ఎదగడం ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ప్రధాన ప్రతిపక్ష పాత్రను బిజెపి పోషించింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ సీట్లను కైవసం చేసుకుంది. బిఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. చాలా చోట్ల డిపాజిట్లు కూడా దక్కలేదు. ఇటువంటి పరిస్థితుల్లో బిఆర్ఎస్ స్థానంలో బిజెపి వచ్చి చేరిందని విశ్లేషణలు మొదలయ్యాయి. కానీ తెలంగాణ బిజెపిలో నేతల మధ్య సమన్వయ లోపంతో పార్టీ బలహీన పడింది. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు కూడా బిజెపికి రాలేదు. అదే సమయంలో కెసిఆర్ పార్టీ తన బలాన్ని పెంచుకుంది. రెండో స్థానంలో నిలిచింది. అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ బిజెపి విఫలం అయింది.ఏపీలో ఎదిగే ప్రయత్నం జరగడం లేదు.

తెలంగాణలో ఎదిగిన తరువాత పార్టీ బలహీనం అవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏపీలో పార్టీ అభివృద్ధి అనేది కూడా జరగదు. ఎందుకంటే కేంద్రంలో ఎన్డీఏ లో టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఆ కారణం చేత ఏపీలో టిడిపిని కాదని బిజెపిని మరింత బలపరిచే పరిస్థితి కనిపించడం లేదు. తెలంగాణలో కెసిఆర్ పార్టీని కాపాడేందుకు బిజెపి తనను తాను తగ్గించుకుంది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ తో బిజెపి చేతులు కలిపిందన్న మాటలు ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. బిజెపికి ఓటు వేస్తే బీఆర్ఎస్ కు వేసినట్టేనని ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. మొత్తానికి అయితే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బీజేపీ ఎదగడం అన్నది ఇప్పట్లో జరిగే పని మాత్రం కాదు.

# ఏపీలోభారీగా ఉద్యోగాలు.. జాబ్ క్యాలెండర్ రెడీ

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, %ఎ=మీా% పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. దాదాపు 99 వేల వరకు నేరుగా నియామకాలకు ఖాళీలున్నాయని అంచనా. రెవెన్యూ, ఉన్నత విద్య, పురపాలక, పంచాయతీరాజ్ వంటి శాఖల్లో వేలాది ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, వాటి వివరాలను సేకరిస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా, మంజూరైన పోస్టులు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలు, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను సేకరించి, ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ విభాగాలు తమ వివరాలను ఇప్పటికే ఈ పోర్టల్‌లో నమోదు చేశాయి. మరికొన్ని విభాగాలు ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను పోర్టల్‌లో పొందుపరిచారు. ఈ వివరాలను ఆయా శాఖల అధిపతులు ధృవీకరించాల్సి ఉంటుంది.ఏపీ ప్రభుత్వ శాఖల్లో ప్రాథమికంగా దాదాపు 30 శాతం వరకు ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఖాళీలలో కొన్నింటిలో ప్రస్తుతం కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటివరకు, 157 ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను నిర్ధారించారు. ఈ సమాచారం ఆధారంగానే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను రూపొందించనుంది. దాదాపు 99వేల వరకు ఖాళీలు నేరుగా నియామకాల (డీఆర్)కు వచ్చేవి ఉన్నాయి. 24 విభాగాల్లో ఖాళీలకు సంబంధించిన వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరో 21 శాఖల వివరాలు నమోదు చేయడం ప్రాసెస్‌లో ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితేనే ఖాళీల లెక్క తేలుతుందంటున్నారు. నిరుద్యోగ యువతతో నేరుగా నియామకాలకు వచ్చే వాటిని చేస్తారు.. కొన్ని పోస్టులను నిబంధనల ప్రకారం ఇన్ సర్వీసు పదోన్నతులతో నింపుతారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలుంటే, ఏడు హెచ్ఓడీలు 4,787 ఖాళీలను గుర్తించారు. వీటిలో 2,552 నేరుగా నియామకాలకు కేటాయించారు. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసుల సమస్యలు తొలగించి భర్తీ చేయడానికి చర్యలు మొదలుపెట్టారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27 వేల ఖాళీల్లో దాదాపు 23ఖ వేల ఉద్యోగాలను నేరుగా నియామకాల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకు పైగా ఖాళీలు గుర్తించగా, వాటిలో 2,600 నేరుగా నియామకాలకు వస్తాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుంటే, వాటిలో 2,400 డీఆర్ పోస్టులు. పంచాయతీరాజ్ శాఖలో నేరుగా నియామకాలకు 26 వేల వరకు పోస్టులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరో మూడు వేల పోస్టులను ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారికి పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలున్నాయి. వీటిలో 1,820 నేరుగా నియామకాలకు కేటాయించారు. 24 ప్రభుత్వ విభాగాలు, ముఖ్యంగా పాఠశాల విద్యా శాఖ, తమ వద్ద ఉన్న మంజూరు పోస్టులు, ఖాళీల వివరాలను ఇంకా ఖరారు చేయలేదు. దీనివల్ల దాదాపు 30 వేల వరకు పాఠశాల విద్యలో బోధన, బోధనేతర ఖాళీలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ విభాగంలో నేరుగా నియామకాలకు 10 వేల పోస్టులు సిద్ధంగా ఉన్నాయి. ఏపీఎస్పీ, ఇంటర్మీడియట్ విద్య, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, కర్నూలు జలవనరుల ప్రాజెక్టులు, దేవాదాయ, కడప జలవనరుల శాఖ ప్రాజెక్టులు, ప్రజా గ్రంథాలయాలు, ఏపీ భవన్, ఎన్‌సీసీ, ప్రింటింగ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ వంటి అనేక విభాగాలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు.

# వంగవీటి ఫ్యామిలీకి కాపు కాస్తారా...

బి. ఎన్. రావు ( నగేష్ బూర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

ఏపీ రాజకీయాల్లో కాపులు ఎప్పుడు ప్రత్యేక స్థానమే. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి వారి ప్రస్తావన ప్రత్యేకంగా ఉంటుంది. వారి ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ప్రకటనలు కూడా వస్తాయి. ఎందుకంటే ఏపీలో సంఖ్యా బలంగా కాపులు అధికం కాబట్టి. అందుకే వారిపై ప్రభావం చూపే ఏ అవకాశాన్ని రాజకీయ పార్టీలు విడుచుకోవు. కాపులు ఏ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటే ఆ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. చాలా సందర్భాల్లో కూడా ఇది చూసాం. మిగతా సామాజిక వర్గాలకు భిన్నంగా ఉంటుంది కాపుల వైఖరి. సీఎం వంటి పోస్టులు దక్కలేదన్న ఆందోళన, ఆవేదన ఆ సామాజిక వర్గంలో ఉంది. అయితే దానిని కొంతవరకు నెరవేర్చారు పవన్ కళ్యాణ్. ఏపీ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకొని డిప్యూటీ సీఎం హోదా వరకు వెళ్లారు. ఈ రాష్ట్రానికి ఏకైక డిప్యూటీ సీఎం గా ఉంటూ చంద్రబాబుతో సమానంగా తన పవర్ను వాడుతున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ టిడిపి తో కలిసి వెళ్తారు. బిజెపిని కలుపుకొని పోటీ చేస్తారు. దీంతో కాపు సామాజిక వర్గం కూటమి వైపు తప్పకుండా ఉంటుంది. అయితే దానికి విరుగుడు చర్యలుగా జగన్మోహన్ రెడ్డి దిగ్గజ కాపు నేతల కుటుంబాలను తన వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశా కిరణ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ప్రచారం ప్రారంభం అయింది.కాపులు అంటే ముందుగా గుర్తొచ్చే పేరు ముద్రగడ పద్మనాభం. ఎందుకంటే ఆయన రాజకీయ నాయకుడిగానే కాకుండా కాపు రిజర్వేషన్ ఉద్యమ నేతగా గుర్తింపు పొందారు. కాపులకు రాజకీయంగా ప్రాతినిధ్యం దక్కడంతో పాటు రిజర్వేషన్లు సైతం కల్పించాలని పోరాడారు. ఈ క్రమంలో ఆయన పోరాటం పక్కకు వెళ్ళింది. ఇప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ప్రకటించారు. అయితే కాపుల్లో ముద్రగడ పద్మనాభం ప్రభావం క్రమేపి తగ్గింది అన్నది వాస్తవం. ఎందుకంటే 2024 ఎన్నికల్లో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడమే కాదు.. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను ఓడిస్తానని శపథం చేశారు. పవన్ ఓడిపోకుంటే తాను పేరు మార్చుకుంటానని కూడా ప్రకటించారు. వైసీపీ దారుణంగా ఓడిపోవడంతో తన పేరు మార్చుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో రాజకీయాల్లో యాక్టివ్ తగ్గించారు.అయితే ముద్రగడ ప్రయోగం విఫలం కావడంతో జగన్మోహన్ రెడ్డిపునరాలోచనలో పడ్డారు. టిడిపిలో ఉన్న వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణను వైసీపీలోకి రప్పించేందుకు ప్రయత్నించాడు. అవి వర్క్ అవుట్ కాకపోయేసరికి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్ వైపు చూసినట్లు తెలుస్తోంది. రాజకీయంగా సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ సీటును కానీ.. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వంగవీటి కుటుంబ అవసరం జగన్మోహన్ రెడ్డికి ఉంది. అందుకే ఈ ఓపెన్ ఆఫర్ చేసినట్లు సమాచారం. అయితే ప్రస్తుతానికి రంగా రాధా మిత్రమండలి ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టి.. 2029 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరాలని అంగీకారం కుదిరినట్లు సమాచారం.ఇప్పుడున్న పరిస్థితుల్లో కాపు సామాజిక వర్గం మద్దతు జగన్మోహన్ రెడ్డికి చాలా అవసరం. ఎందుకంటే కాపులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను తమ ఐకానిక్ లీడర్ గా భావిస్తున్నారు. పవన్ కళ్యాణ్ లో తమ సామాజిక వర్గ విజయాన్ని చూసుకుంటున్నారు. 2019 నుంచి 2024 మధ్య వైసీపీ పాలనలో తమకు ఎదురైన పరిణామాలు కాపు సామాజిక వర్గానికి తెలుసు. అందుకే జగన్ ప్రయత్నాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు కానీ వంగవీటి మోహన్ రంగ కుమార్తె ఆశాకిరణ్ వైసీపీలో చేరితే మాత్రం అది కుటుంబాన్ని చీల్చినట్టే. వంగవీటి కుటుంబాన్ని చీల్చడం ద్వారా కొత్త విమర్శను ఆయన ఎదుర్కోవడం ఖాయం. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్

## 39 మంది లబ్ధిదారులకు 26.73 లక్షల రూపాయలు అందజేత







**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 18:**
పేద వర్గాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.మంగళవారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో 25వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను 39 మంది లబ్ధిదారులకు మొత్తం 26.73 లక్షల రూపాయలు విలువగల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పేద వర్గాల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అదేవిధంగా సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధిని చేసి చూపిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావుకి లబ్ధిదారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల తెదేపా అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, బి. కృష్ణారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు,చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, రావూరి రామకోటయ్య, బెజవాడ ప్రసాద్ షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీగల మహిళను అభినందించిన ఎస్ఐ శివ నాగరాజు



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 18**
గుడ్లూరు మండలం చెమిడిది వాడుకు చెందిన గద్దె సువార్తమ్మ కు కందుకూరు పట్టణంలో పోస్ట్ ఆఫీస్ సెంటర్ సమీపంలో సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఒక బంగారు గొలుసు దొరికింది. వెంటనే ఈరోజు ఆ చైన్ ను కందుకూరు పట్టణ ఎస్సై శివనాగరాజుకు ఆమె అందజేశారు. ఆమె నిజాయితీని ఎస్సై అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి నిజాయితీగల వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. అదేవిధంగా చేను పోగొట్టుకున్న వారు కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్లో తనను సంప్రదించమని తెలిపారు.

# బాదినేని పల్లె గ్రామపంచాయతీ భవనానికి స్థలం కేటాయింపు.



**కొమరోలు పెన్ పవర్ నవంబర్ 18**
కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంగళవారం ఎంపీడీవో సానికొమ్ము సత్యం తదితర అధికారులు పరిశీలించారు. ఆ సందర్భంగా ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన గల 64/3 సర్వేనెంబర్ లోని ఆరు సెట్ల గ్రామకంఠం స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. ఆ మేరకు సదరు స్థలంలో గ్రామ పంచాయతీ భవన నిర్మించేందుకు నిర్ణయించి స్థలాన్ని సంబంధిత శాఖ అధికారులకు అప్పగించారు. ఆ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు ,స్పెషల్ ఏఈ సుబ్బారావు, బాదినేని పల్లె సర్పంచ్ జయరాం రెడ్డి, సూరవారిపల్లి వీఆర్వో రాజేశ్వరి, సర్వేరు ,కాంట్రాక్టర్ పాల్గొన్నారు.

# నేడు రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ

### వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు



**కొనకనమిట్ల పెన్ పవర్ నవంబర్ 18**
మండలంలోని రైతులకు నేడు అన్నదాత సుఖీభవ జమ కానున్నట్లు వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు తెలియచేసారు.21వ విడతగా రూ.5,000,పీఎం కిసాన్ పథకం కింద రూ.2,000 కలిపి మొత్తం రూ.7,000 అర్హులైన రైతు ఖాతాలో జమ కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించారు.మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద మొత్తం 9,061 మంది రైతులకు రూ.4 కోట్లు 53 లక్షలు,పీఎం కిసాన్ పథకం కింద 7,990 మంది రైతులకు రూ.1 కోటి 59 లక్షలు ఇలా కలిపి మొత్తం 6 కోట్లు 13 లక్షల రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ అవుతాయని వెల్లడించారు.ఈ సందర్భంగా, రైతులందరూ తమ సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించబోయే అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వ్యవసాయ అధికారి రైతులకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ శ్రీ కళా వేదిక ఏపీ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ గా డా. చక్కా కేశవ



**కందుకూరు పెన్ పవర్, నవంబర్ 18**
నిరంతరం సాహిత్య కార్యక్రమాలతో ప్రపంచంలోనే పెద్ద సాహితీ సంస్థ గా పేరొందిన శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ సాంస్కృతిక సామాజిక సేవా కళా రంగ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ గా వాసవి సముదాయాల మీడియా చైర్మన్, ప్రకాశం జిల్లా సంఘం మీడియా చైర్మెన్, ఆర్యవైశ్య జర్నలిస్టుల రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావును శ్రీ శ్రీ కళా వేదిక సిఈవో కళారత్న కత్తి మండల ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ నాగభూషణం నియమించారు. మంగళవారం జనార్ధన స్వామి ఆలయంలో డాక్టర్ కేశవరావును ఘనంగా సన్మానించారు. ఈశ్వరీభూషణం మాట్లాడుతూ మీడియా చైర్మన్ గా, జర్నలిస్టు గా మంచి గుర్తింపు తెచ్చుకుని, సేవాభావంతో మంచికి మారుపేరుగా నిలిచిన చక్కా కేశవరావును శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర పదవి లో గౌరవ స్థానం కల్పించిందని, సంస్థ పట్ల వారికి ఎంతో అభిమానం గౌరవం వుందన్నారు. గతంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ శతాధిక కవి సమ్మేళనం కందుకూరిలో జరిపినప్పుడు కేశవరావు ఎంతో గొప్ప సహకారం అందించారని ఈ సందర్భంగా వారి సేవను గుర్తు చేశారు .ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ తనకు శ్రీ శ్రీ కళావేదికలో ఏపీ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ గా నియమించిన కత్తిమండ ప్రతాప్ కు, ఈశ్వరి నాగభూషణంకు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీ శ్రీ కళా వేదిక అభివృద్ధికి, సాహిత్య కార్యక్రమాలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కేశవరావుకు సాహితీ వేత్తలు, కళాకారులు, మిత్రులు, పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోశ్రీ శ్రీ కళావేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి,శ్రీ అన్నమయ్య సంగీత సాహిత్య వేదిక అధ్యక్షులు ఇనకొల్లు మస్తానయ్య, గౌరవ అధ్యక్షులు గుండాబత్తిన వెంకటస్వామి, హిందీ మాస్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సందడి సందడిగా కార్తీక వన భోజనాలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు నవంబర్ 18**



ఒంగోలు ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన కార్యక్రమం కొత్తపట్నం దగ్గర అమరా గార్డెన్స్ లో మంగళవారం సాంస్కృతిక కార్యక్రమా లతో సందడి సందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు, వారి అనుబంధ వృత్తుల వారు విరివిగా పాల్గొన్నారు. అధ్యక్షులు దగ్గుబాటి వెంకట్రావు సంఘ వెల్ఫేర్ కార్యక్రమా లను గురించి సంఘ సభ్యులకు వివరించారు. సభ్యులందరూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్స్ ను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆకృతి ప్రింటెక్స్ విజయవాడ వారి ఆల్బమ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సంఘ సభ్యులకు పోస్టల్ ఇన్సూరెన్స్ చేశారు. అనంతరం వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దొడ్డా చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి చంద్ర, బొజ్జా వెంకటేశ్వర్లు, ట్రెజరర్ రసూల్, భాస్కర్, శ్రీను, జెమినీ శ్రీను, ఉదయ్ హరి, మట్టా సత్యం, సీనియర్ ఫోటోగ్రాఫర్స్, సభ్యులు అందరూ పాల్గొన్నారు.




# ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలా రెడ్డి ని కలిసిన కైపు వెంకటకృష్ణారెడ్డి



**దర్శి నవంబర్ 18 పెన్ పవర్ :**
రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజకవర్గం సమన్వయకర్త కైపు వెంకటకృష్ణా రెడ్డి విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ని దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కైపు వెంకటకృష్ణా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఇద్దరూ సుదీర్ఘంగా చర్చించారు. తాజా రాజకీయ పరిస్థితులు, నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమాలు, కొనసాగుతున్న కార్యాచరణ, భవిష్యత్తు ప్రణాళికలు తదితర విషయాలు సమావేశంలో చర్చకు వచ్చాయి. ఈ భేటీలో షర్మిలా రెడ్డి కీలక సూచనలు అందించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలపై గళం విప్పాలని, కాంగ్రెస్ పార్టీని మరింత బలపర్చే దిశగా కృషి చేయాలని కైపు వెంకటకృష్ణా రెడ్డి కి సూచించారు.

# శిరిడి సాయిబాబా మందిరంలో శివునికి ప్రత్యేక అభిషేక పూజలు



**పెద్ద దోర్నాల పెన్ పవర్ నవంబర్ 18**
పట్టణంలోని శ్రీ సాయిబాబా మందిరంలో కార్తీక పర్వదినాన పురస్కరించుకొని ఆకాశదీపం మోహిత్ శర్మ స్వామివారికి అభిషేకాలు దీపాలు వెలిగించారు ఈ కార్యక్రమంలో బి వీరారెడ్డి. బొమ్మలాపురం కాశి తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com